www.vishalabharati.com
epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్
19.01.2024
సంపుటి:2 సంచిక:89

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక



# తెలంగాణలో 50 స్కిల్లింగ్ సెంటర్లు

- భారీ పెట్టుబడులు పెట్టేందుకు టాటా గ్రూప్ రెడీ
- రూ.1500 కోట్లు ఇన్వెస్ట్ చేసేందుకు ఒప్పందం
- సీఎం రేవంత్‌రెడ్డితో చైర్మన్ చంద్ర శేఖరన్ భేటీ
- పెట్టుబడులు పెట్టేందుకు 'క్యూసెంట్రిక్' ఆసక్తి
- రూ. 231 కోట్లతో హెల్త్‌కేర్ డివైజెస్ సెంటర్

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దావోస్ పర్యటన సక్సెస్‌ఫుల్‌గా సాగుతోంది. పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ఈ సదస్సుకు వెళ్లిన తెలంగాణ సీఎం టీమ్.. ప్రముఖ కంపెనీలతో అనేక కీలక ఒప్పందాలు కుదుర్చుకున్నారు. అదానీ, టాటా, జేఎస్‌డబ్ల్యూ, గోద్రెజ్, గోది, వెబ్ వర్క్స్, ఆరాజెన్ లాంటి దిగ్గజ కంపెనీలు ఇందులో ఉన్నాయి. దాంతో, తెలంగాణకు వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయి. తాజాగా టాటా గ్రూప్ కంపెనీలో అగ్రిమెంట్ చేసుకోగా.. ఇందులో భాగంగా తెలంగాణలోని 50 ఐటీఐలలో అధునాతన సాంకేతిక నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఏర్పాటు కానున్నాయి. రాష్ట్రంలోని 50 ఐటీఐలలో అధునాతన సాంకేతిక నైపుణ్య శిక్షణ కేంద్రాల (స్కిల్లింగ్ సెంటర్లు) ఏర్పాటుకు టాటా గ్రూప్ కంపెనీ ఒప్పందం చేసుకుంది. వీటిలో కొత్త కోర్సులు, మాస్టర్ ట్రైనర్ల నియామకానికి రూ.1500 కోట్ల పెట్టబడులు పెట్టనుంది. దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో టాటా సన్స్ చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమయ్యారు. ఇప్పటికే వివిధ రంగాల్లో విస్తరించిన టాటా గ్రూప్ తెలంగాణలో చేపట్టబోయే భవిష్యత్ వ్యాపార ప్రణాళికలపై చర్చించారు.
ఐటీ రంగంలో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) హైదరాబాద్ లోని అతి పెద్ద ఐటీ కంపెనీలలో ఒకటి . ఇందులో 80 వేల మందికి పైగా ఉద్యోగులున్నారు. రాబోయే కొన్నేళ్లలో టీసీఎస్ మరింత వృద్ధి

..మిగతా 2 లో

# నేలపైనే నిద్ర.. కొబ్బరి నీళ్లే ఆహారం

**కఠోర నియమాలు పాటిస్తున్న ప్రధాని మోడీ**

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

జనవరి 22న అయోధ్యలో జరగనున్న ప్రాణ ప్రతిష్టకు ప్రధాని నరేంద్ర మోడీ అనుష్ఠాన దీక్ష పాటిస్తున్నారు. ప్రాణ ప్రతిష్టకు ఆతిథ్యం ఇవ్వడానికి అవసరమైన నియమాలపై ప్రధాని మోడీ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. దీంతో మోడీ కొబ్బరి నీళ్లు మాత్రమే తాగుతూ నేలపై దుప్పటి కప్పుకుని నిద్రపోతున్నారు. గురువారం అనుష్ఠాన దీక్ష ఆచారాల ఎనిమిదో రోజు ఇంతవరకు ప్రధానమంత్రి ఆహారం తీసుకోలేదు. అనుష్ఠాన దీక్షను అనుసరించడం చాలా కష్టం. ఈ కఠినమైన నిబంధనలను అనుసరించడంతో పాటు ప్రధానమంత్రి తన అధికారిక పనిని చేస్తున్నారు. ప్రధాని మోడీ గతవారం రోజుల్లో మహారాష్ట్ర, కేరళ, ఆంధ్రప్రదేశ్‌లలో కూడా పర్యటించారు. ప్రస్తుతం అయోధ్యలో నిర్మిస్తున్న రామ మందిరాన్ని ప్రతిష్టించడానికి ముందు ప్రధాని మోడీ 11 రోజుల పాటు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. అతను సోషల్ మీడియా ప్లాట్ ఫారమ్‌లో ఒక పోస్ట్‌లో 'ప్రత్యేక ఆచారాన్ని ప్రారంభిస్తున్నాను' అని చెప్పాడు. జనవరి 22న అయోధ్యలో నిర్మిస్తున్న రామమందిర ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యతిథిగా హాజరవుతారు. ప్రాణ ప్రతిష్ఠా కార్యక్రమంలో చీఫ్ అర్చక్‌గా పండిట్ లక్ష్మీకాంత దీక్షిత్ ఈ విషయాన్ని ధృవీకరించారు.







# నాంపల్లి క్రిమినల్ కోర్టు సంచలన తీర్పు

- భార్యను చంపిన నిందితుడికి ఉరిశిక్ష
- హైదరాబాద్‌లో ఉరిశిక్ష విధించడం తొలిసారి

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

హైదరాబాద్‌లోని నాంపల్లి క్రిమినల్ కోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. అదనపు కట్నం కోసం భార్యను చంపిన భర్తకు ఉరిశిక్ష విధిస్తూ తీర్పును వెలువరించింది. 2018కి సంబంధించిన కేసులో నిందితుడికి ఉరిశిక్ష విధిస్తూ నాంపల్లి కోర్టు గురువారం తీర్పునిచ్చింది. వివరాల ప్రకారం.. అదనపు కట్నం కేసులో భార్యను కడతేర్చిన వ్యక్తికి ఉరిశిక్ష విధించింది. భవానీ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో ఇంజామ్ హక్ అనే వ్యక్తి అదనపు కట్నం కోసం తన భార్యను తీవ్ర వేధింపులకు గురిచేసేవాడు.. అంతటితో ఆగకుండా ఆమెను తీవ్రంగా కొట్టేవాడు.. ఈ క్రమంలో 2018లో ఇంజమ్ హక్ భార్యను అత్యంత కిరాతకంగా హత్య చేశాడు. దీంతో, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అదనపు కట్నం కోసం ఇంజామ్ హక్.. భార్యను కిరాతకంగా హత్యచేసినట్లు ఆధారాలను సమర్పించారు. ఈ కేసును విచారించిన నాంపల్లి క్రిమినల్ కోర్టు ధర్మాసనం.. నిందితుడికి ఉరిశిక్ష విధిస్తూ తీర్పును వెల్లడించింది. ఇదిలా ఉండగా హైదరాబాద్‌లో ఒక నిందితుడికి ఉరిశిక్ష విధించడం ఇదే మొదటిసారి.. అని పోలీసులు తెలిపారు.

# బడ్జెట్‌పై కసరత్తు





- శాఖల వారీగా అధికారులతో డిప్యూటీ సీఎం రివ్యూ
- ఎంత కష్టమైనా బరిద్దాం.. ప్రజలకు మేలు చేద్దాం
- ఆరు గ్యారంటీల అమలుపై పక్కాగా ఫోకస్‌పెట్టాలి
- అధికారులు, ప్రభుత్వం సమన్వయంతో పని చేయాలి
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పిలుపు

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

ప్రజలపై భారం మోపకుండ అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ప్రత్యామ్నాయ వనరుల సమీకరణపై దృష్టి సారించి రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుదామని డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి 202425 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వార్షిక బడ్జెట్ ప్రతిపాదనల తయారీపై రెవెన్యూ, గృహ నిర్మాణం, ఐ అండ్ పిఆర్, ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆస్తులు సృష్టించి, సృష్టించిన ఆస్తులతో వచ్చిన ఆదాయం ప్రజలకు పంచడానికి ఎంత కష్టమైన అధికారులు, ప్రభుత్వం కలిసి పని చేసి ప్రజలకు మేలు చేద్దామని దశ దిశ నిర్ధేశం చేశారు. తెలంగాణను ప్రజాస్వామిక, సంక్షేమ రాష్ట్రంగా అభివృద్ధి చేయడమే ప్రజా పాలన లక్ష్యమని వివరించారు. ప్రజలకు మేలు చేయడమే ఇందిరమ్మ రాజ్యం, కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు పని చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలు రెవెన్యూ శాఖలో ఉన్నటువంటి భూముల లీజు గడువు దాటిన వాటిపై దృష్టి సారించాలన్నారు. రాష్ట్ర ప్రజలకు చెందాల్సిన ఆస్తులు కొద్ది మంది చేతుల్లో ఉండటానికి వీలులేదని, ప్రభుత్వ ఆస్తులు ప్రజలకు చెందాలన్నారు.
ధరణితో ప్రజల హక్కులను కాలరాశారు. గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణిలో కాస్తు కాలం తొలగించి రైతుల హక్కులను కాలరాసిందన్నారు. ఇప్పుడు

..మిగతా 2 లో

# మేడారం జాతరకు కూడా.. మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం

- మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

'ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించాం, ఇప్పటి వరకు 9 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం చేశారు. మొన్న సంక్రాంతి కి మహిళలకు ఉచితంగా ప్రయాణం కల్పించాం. మేడారం జాతర కి కూడా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పిస్తున్నామని రవాణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మన్నెగూడ లో రామోజీ ఫౌండేషన్ సహకారంతో కొత్త ఆర్టీఏ కార్యాలయాన్ని ప్రారంభోత్సవం చేశారు. ముఖ్య అతిధిగా హాజరైన ఆయన ఇబ్రహీంపట్నం

..మిగతా 2 లో





# డిఫాల్ట్ మిల్లర్లకు 31 డెడ్‌లైన్!

- తర్వాత కఠిన చర్యలు తీసుకుంటాం
- సీఎంఆర్ సేకరణలో నిర్లక్ష్యం వద్దు
- సివిల్‌సప్లై శాఖ కమిషనర్ డీఎస్‌చౌహాన్
- అడిషనల్ కలెక్టర్లు , డీసీఎస్‌వోలతో సమీక్ష

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**

ఏది ఏమైనా సరే ఈ నెల 31వ తేదీలోగా గత ఏడాది వానాకాలం సీజన్‌కు సంబంధించిన కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్)ను మిల్లర్ల నుంచి పూర్తిస్థాయిలో సేకరించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని సివిల్‌సప్లై శాఖ కమిషనర్‌డీఎస్‌చౌహాన్ అధికారులను ఆదేశించారు. రైసు మిల్లర్ల నుంచి బియ్యాన్ని సేకరించి

..మిగతా 2 లో





# ఎంపీ ఎన్నికల వేళ.. బీఆర్ఎస్‌కు బిగ్ షాక్!

- ఇద్దరు కీలక నేతలతో మంత్రి 'పొన్నం' భేటీ
- స్వామిగౌడ్, ప్రకాశ్‌గౌడ్‌పార్టీ వీడుతున్నారని చర్చ
- త్వరలో 'హస్తం' గూటికి చేరుతారని ప్రచారం

..మిగతా 2 లో



# బీజేపీ జిల్లా అధ్యక్షుల మార్పు

- ఆరుగురు మోర్చా అధ్యక్షులను కూడా..
- ఉత్తర్వులు జారీ చేసిన పార్టీ కార్యాలయం

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ తెలంగాణ నాయకత్వం పార్టీ బలోపేతంపై ఫోకస్ పెట్టింది. మెజార్టీ స్థానాల్లో విజయమే లక్ష్యంగా బీజేపీ ప్లాన్ చేస్తోంది. ఇందులో భాగంగానే మరో కీలక నిర్ణయం తీసుకుంది. గురువారం పలు జిల్లాల అధ్యక్షులను మార్చింది. ఆయా జిల్లాలకు కొత్త అధ్యక్షులను నియమించింది. అలాగే, కొత్తగా ఆరుగురు బీజేపీ మోర్చా అధ్యక్షులను కూడా నియమించింది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యాలయం

..మిగతా 2 లో

# నిలకడగా తమ్మినేని వీరభద్రం ఆరోగ్యం

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

తమ్మినేని వీరభద్రం ఆరోగ్యం నిలకడగా ఉందని, చికిత్సకు స్పందిస్తున్నారని ఏఐజీ ఆస్పత్రి వైద్యులు విడుదల చేసిన హెల్త్‌బులెటెన్‌లో పేర్కొన్నారు. ఆయనకు వైద్యుల పర్యవేక్షణలో వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నామని, చికిత్సకు స్పందిస్తున్నారని మరో 24- 48 గంటలు చాలా కీలకమని తెలిపారు. ఆయనను సీపీఎం బీవీ రాఘవులు పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి ఆయన ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వీరభద్రం ఆరోగ్యం నిలకడగా ఉందని, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎవరు ఆందోళన చెందొద్దని, ఆస్పత్రికి రావద్దని సూచించారు.




# ఎమ్మెల్సీ అభ్యర్థులుగా.. మహేశ్ గౌడ్, 'బల్మూరి' నామినేషన్

- హాజరైన డిప్యూటీ సీఎం 'భట్టి', మంత్రులు
- పోటీలో ఉండబోమని బీఆర్ఎస్ స్పష్టం
- ఎమ్మెల్సీల ఎన్నిక ఏకగ్రీవమయ్యే ఛాన్స్
- కష్టపడ్డ కార్యకర్తల శ్రమ వృథా పోదన్న ఉత్తమ్



**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**

కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్, బల్మూరి వెంకట్ గురువారం నామినేషన్లు దాఖలు చేశారు. మధ్యాహ్నం 12 గంటలకు వారు అసెంబ్లీ సెక్రటరీ కార్యాలయంలో నామినేషన్ పత్రాలు అందించారు. వారి వెంట డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి

..మిగతా 2 లో

# ఎంపీ ఎన్నికల వేళ..

# బీఆర్ఎస్‌కు బిగ్ షాక్!

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఆ పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయి. ఎక్కువగా బీఆర్ఎస్ నాయకులే హస్తం గూటికి చేరుతున్నారు. ఈ క్రమంలో రాజేంద్ర నగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ కాంగ్రెస్‌లో చేరుబోతున్నారనే ప్రచారం జోరుగా కొనసాగుతున్నది. దీనికి కారణం ఇవాళ ఉదయం ఎమ్మెల్యే ఇంటికి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రావడమే. మొదట మంత్రి పొన్నం ప్రభాకర్ బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్వామి గౌడ్ ఇంటికి వెళ్లారు. కొద్దిసేపు సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు.

ఆ తర్వాత ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌తో మైలార్‌దేవుపల్లిలోని ఆయన నివాసానికి వెళ్లారు. ఆయన వెంట ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ ఉన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేతో దాదాపు గంటసేపు వీరి భేటీ జరిగిందని సమాచారం. ప్రకాశ్‌గౌడ్, స్వామి గౌడ్‌లను కాంగ్రెస్ పార్టీలోకి రావాలని మంత్రి కోరినట్లు తెలుస్తున్నది. మంత్రి పొన్నం ప్రభాకర్ బీఆర్ఎస్ నేతలతో భేటీ కావడం తెలంగాణలో చర్చకు దారితీసింది. వారిని కాంగ్రెస్ పార్టీలోకి తీసుకువెళ్లేందుకు ఆయన సమావేశమైనట్లు స్థానికంగా చర్చించుకుంటున్నారు. ఈ తాజా పరిణామాలు త్వరలోనే రంగారెడ్డి జిల్లాలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయనే ప్రచారం ఊపందుకుంది. అయితే వీరంతా ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు కావడం విశేషం.

**త్వరలో మినిస్టర్ క్వార్టర్స్‌లో భేటీ**

మంత్రులందరూ త్వరలోనే మినిస్టర్ క్వార్టర్స్‌కు షిఫ్ట్ అవుతున్నారని, తర్వాత వివిధ కుల సంఘాల నేతలతో సమావేశమై వారి అభిప్రాయం తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి సత్వరం చర్యలకు ఉపక్రమిస్తున్నట్లు వివరించారు. అన్ని దేవాలయాల్లో ఆయా సంఘాల భవనాలు ఉండాలని కోరుకుంటున్నానని మంత్రి వెల్లడించారు. అయితే బీఆర్ఎస్ నేతలతో సమావేశం మర్యాదపూర్వక భేటీ అని మంత్రి పొన్నం పేర్కొన్నారు. రాజకీయ అంశాలు చర్చకు రాలేదని చెప్పడం గమనార్హం.

# బడ్జెట్‌పై కసరత్తు



**మొదటిపేజీ తరువాయి**

ఆ పరిస్థితి ఉండొద్దని అధికారులకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రతి సంవత్సరం జమా బంధీ చేసేవారని గుర్తు చేశారు. 2014 తరువాత ఆ విధానం పాటించకుండ ఐదారు సంవత్సరాలు రెవెన్యూ సదస్సలు నిర్వహించకుండ జమా బంధీని నిలుపుదల చేయడం వల్ల ఆనేక సమస్యలతో రైతులు ఇబ్బందులు పడ్డారని తెలిపారు. గత ప్రభుత్వం ధరణి సాఫ్ట్వేర్ తీసుకొచ్చి ప్రభుత్వ, అసైన్డ్, మాన్యం, ఎండోమెంట్, ఆనేక త్యాగాలు, పోరాటాలు చేసిన ఫలితంగా వచ్చిన చట్టాల ద్వారా వచ్చిన భూములను పార్ట్ బి లో పెట్టి ఆ రైతుల హక్కులను కాలరాసిందన్నారు. పార్ట్ బిలో ఉన్న భూములను క్లియర్ చేయడానికి కావాల్సిన సిస్టం కూడా లేకుండా చేయడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ధరణి వల్ల ప్రజలకు సంబంధించిన భూములు కొంత మంది ఆధీనంలోకి వెళ్లాయని, అదే విధంగా ప్రభుత్వ భూములు సైతం కొద్ది మంది చేతుల్లోకి వెళ్లాయని వాటిని గుర్తించి తిరిగి తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ శాఖ అధికారులను ఆదేశించారు.

2014 సంవత్సరం వరకు రాష్ట్ర వ్యాప్తంగా అసైన్ చేసి పంపిణీ చేసిన భూముల వివరాలు? 2014 నుంచి 2024 సంవత్సరం వరకు గత ప్రభుత్వం వెనక్కి తీసుకున్న భూములు? వాటిని ఏ అవసరాల కోసం వాడారు? వెనక్కి తీసుకున్న భూముల్లో మిగిలి ఉన్న భూమి ఎంత? అన్ని వివరాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని రెవెన్యూ శాఖను అదేశించారు. తెలంగాణలో జరిగిన ప్రతి పోరాటం భూమి కోసమే తెలంగాణలో జరిగిన ప్రతి పోరాటం భూమి కోసమే జరిగిందని డిప్యూటి సీఎం వివరించారు. 19451952 మధ్యన జరిగిన తెలంగాణ సాయుధ రైతంగా పోరాటం, ఆతరువాత జరిగిన నక్సల్ బరి ఉద్యమం, 1969 తెలంగాణ పోరాటం ఇలా అనేక పోరాటాలు భూమి కోసమే జరిగాయని ఆపోరాటాల ఫలితంగా గత ప్రభుత్వాలు చట్టాలు తెచ్చి టెనన్సీ యాక్ట్, భూ సంస్కరణల చట్టం ద్వారా రైతులకు భూములపై హక్కులు కల్పించారని చెప్పారు. ఈ హక్కులను ధరణి పేరిట కాలరాయడం సరికాదన్నారు. 2004 2009 మధ్య ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నక్సల్స్ తో జరిపిన చర్చలు ప్రజా సంఘాల నాయకులు చేసిన 104 రికమండేషన్స్‌లో 93 రికమండేషన్స్‌కు కోనేరు రంగారావు కమిటి ద్వారా చట్టాలు చేసి భూ సమస్యలు పరిష్కారం కొరకు సీసీఎల్ఏ నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు ప్రత్యేక అధికారులు నియమించినట్టు గుర్తు చేశారు. ప్రజలు చేసిన పోరాటాలు, త్యాగాలతో చేసిన చట్టాల ద్వారా భూమిపై ప్రజలు తెచ్చుకున్న హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.

గత ప్రభుత్వంలో ఆగిపోయిన ఆపద్బాంధు, పిడుగుపాటుతో చనిపోయిన కుటుంబాలకు అందించే ఆర్థిక సహాయానికి సంబంధించిన పథకాలకు నిధులు కేటాయించకుండ గత ప్రభుత్వం ఆపివేసిందని అధికారులు వివరించారు. కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాల్లో తెలంగాణకు 1.50 లక్షల ఇండ్ల నిర్మాణానికి మాత్రమే నిధులు ఇచ్చిందని, 202324 సంవత్సరంలో ఇండ్ల నిర్మాణ పథకానికి తాత్కలిక బ్రేకులు వేసిందని అధికారులు చెప్పారు. వచ్చే వార్షిక సంవత్సరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం తయారు చేసిన ప్రతిపాదనలను డిప్యూటీ సీఎంకు వివరించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 2లక్షల ఇండ్ల నిర్మాణానికి గాను 67 వేల ఇండ్ల నిర్మాణం పూర్తి చేశామని, మిగతా ఇండ్ల నిర్మాణం పనులు జరుగుతున్నాయని చెప్పారు. మంత్రి తమ్మలతో కలిసి వ్యవసాయం, మార్కెటింగ్, చేనేత జౌలి, ఉద్యానవన శాఖలపై సమీక్ష 202425 వార్షిక బడ్జెట్ ప్రతిపాదనలపై మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుతో కలిసి రాష్ట్ర సచివాలయంలో వ్యవసాయం, మార్కెటింగ్, చేనేత జౌలి, ఉద్యానవన శాఖలపై డిప్యూటీ సీఎం సమీక్షించారు. రైతు బీమా, పంటల బీమా, రైతుబంధు, ఆయిల్ ఫామ్ పంటల సాగు, ధాన్యం కొనుగోలు, డ్రిప్ సాగుకు కేటాయించిన నిధుల ఖర్చులపై చర్చించారు.

నకిలీ విత్తనాలు మార్కెట్ లోకి రాకుండా సంపూర్ణంగా అరికట్టాలని, విత్తన తయారీలో ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించని కంపెనీలపై ఉక్కు పాదం మోపాలని అధికారులను మంత్రులు ఆదేశించారు. చేనేత జౌలి శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. బతుకమ్మ చీరలు, విద్యార్థులకు అందించే యూనిఫామ్ వస్త్ర తయారీ గురించి ఆరా తీశారు. ఈ వార్షిక సంవత్సరానికి కావలసిన బడ్జెట్ ప్రతిపాదనలు ఆయా శాఖల అధికారులు ఆర్థిక శాఖ అధికారులకు అందజేశారు. ఈ సమవేశంలో ర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, శ్రీనివాసరాజు, ఐ ఆండ్ పిఆర్ స్పెషల్ కమిషనర్ అశోక్ రెడ్డి, ఫైనాన్స్ జాయింట్ సెక్రెటరీ హరిత, వ్యవసాయ శాఖ సెక్రటరి రఘునందన్ రావు, డిప్యూటి సీఎం సెక్రటరి కృష్ణ భాస్కర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# డిఫాల్ట్ మిల్లర్లకు 31 డెడ్‌లైన్!

**మొదటిపేజీ తరువాయి**

ఎఫ్‌సీఐకి అప్పగించడానికి 13 రోజుల సమయం మాత్రమే ఉందని, ఈ సమయంలో అందరం సమష్టిగా, సమన్వయంతో పనిచేసి లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. కస్టమ్ మిల్లింగ్ రైస్, డిఫాల్ట్ మిల్లర్ల నుంచి ఫెనాల్టీ వసూలు, పీడీఎస్‌బియ్యం నాణ్యత, పాత గన్నీ సంచుల సేకరణ, వినియోగం తదితర అంశాలపై ఎంసీహెచ్‌ఆర్డీలో గురువారం అడిషినల్ కలెక్టర్లు, డీసీఎస్‌వోలు, డీఎంలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ డీఎస్ చౌహాన్ మాట్లాడుతూ ఉద్దేశపూర్వకంగా ఎఫ్ఎస్ఐకి బియ్యం ఇవ్వకుండా డిఫాల్ట్ చేసుకుని 31వ తేదీ తర్వాత గతంలో మాదిరిగా పాత పద్ధతిలో పౌరసరఫరాల సంస్థకు బియ్యం ఇస్తామంటే కుదరదని, ఎట్టిపరిస్థితులోనూ అంగీకరించబోమని స్పష్టం చేశారు. ప్రజాపంపిణీకి కార్పొరేషన్ దగ్గర అవసరమైన బియ్యం నిల్వలు ఉన్నాయని, ఆ పరిస్థితిలో ప్రతి బియ్యం గింజను కూడా ఎఫ్‌సీఐకి అప్పగించాల్సిందేనని అన్నారు. ప్రతిసారి డిఫాల్ట్‌కావడం తర్వాత కార్పొరేషన్కు బియ్యం ఇవ్వడం ఒక అలవాటుగా మారిందని అసంతృప్తి వ్యక్తం చేస్తూ పాత పద్ధతులను పక్కన పెట్టాల్సిందేనని స్పష్టం చేశారు. కార్పొరేషన్ డంపింగ్ యార్డ్ కాదనే విషయాన్ని ప్రతిఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. డిఫాల్ట్ అయిన మిల్లర్లపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గతంలో డిఫాల్ట్ అయిన మిలర్ల నుంచి 25శాతం ఫెనాల్టీని వసూలు చేస్తామని ఈ విషయంలో ఎవరిని వదిలి పెట్టబోమన్నారు. బియ్యం సేకరణ అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రంగా పరిగణిస్తున్నారని అన్నారు. సీఎంఆర్ డెలవరీలపై ఇప్పటికే మంత్రిగారు కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించిన తర్వాత డెలవరీలలో కాస్తా వేగం పెరిగిందని ఇందుకు కృషిచేసిన జిల్లా కలెక్టర్లకు అభినందనలు తెలియజేశారు. రాష్ట్రంలో మిల్లింగ్ సామర్థ్యం ప్రకారం మిల్లింగ్ జరగడంలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. రోజుకు ఒక షిఫ్ట్ ప్రకారం 71వేలు, రెండు షిఫ్ట ప్రకారం 1.40 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని మిల్లింగ్ చేసే సామర్థ్యం ఉన్నా ఏ ఒక్కరోజు కూడా సామర్థ్యం ప్రకారం మిల్లింగ్ జరగడంలేదన్నారు.

**పీడీఎస్ బియ్యం నాణ్యత మెరుగుపడాలి**

ప్రజాపంపిణీ ద్వారా పేదలకు అందిస్తున్న రేషన్ బియ్యం నాణ్యత చాలా మెరుగుపడాల్సిన అవసరం ఉందని, నాణ్యత విషయంలో ఏమాత్రం రాజీపడకూడదని అధికారులను ఆదేశించారు. సేకరిస్తున్నారని కొంత మంది అధికారులు ఉద్దేశపూర్వకంగా అవసరానికి మించి అధిక మొత్తంలో గన్నీ సంచులను సేకరిస్తున్నారని ఇందులో 20 శాతం, 30 శాతం కూడా వినియోగించని జిల్లాలు ఉన్నట్లు తన దృష్టికి రాగానే విచారణకు అదేశించడం జరిగిందన్నారు. వచ్చే సీజన్ నుంచి ఇటువంటి విధానాలకు స్వస్తి పలకలన్నారు.

# తెలంగాణలో 50 స్కిల్లింగ్ సెంటర్లు



**మొదటిపేజీ తరువాయి**

చెందనుంది. టాటా అడ్వాన్స్ డ్ సిస్టమ్స్ లిమిటెడ్ ఇప్పటికే గ్లోబల్ డిఫెన్స్, ఏరోస్పేస్ రంగంలో పలు ప్రాజెక్టులు చేపట్టింది. బోయింగ్, సికోర్స్ కీ, జీఈ, లాక్‌హీడ్ మార్టిన్ వంటి కంపెనీలతో కలిసి పెట్టుబడులు పెట్టింది.

రాష్ట్రంలోని ప్రభుత్వ ఐటీఐలను అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్ గ్రేడ్ చేసేందుకు టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ (టీటీఎల్) ప్రభుత్వ భాగస్వామ్యంతో ఈ కొత్త ప్రాజెక్టు చేపడుతోంది. లాంగ్ టర్మ్, షార్ట్ టర్మ్ కోర్సులతో పాటు నైపుణ్యాల మధ్య అంతరాన్నితగ్గించే బ్రిడ్జి కోర్సులు నిర్వహిస్తుంది. కొత్త కోర్సులకు పెట్టుబడులు పెడుతుంది. టాటా గ్రూప్ కు చెందిన ఎయిర్ ఇండియా విస్తరణలోనూ హైదరాబాద్ ను ట్రాన్సిట్ హబ్ గా ఎంచుకోనుంది. హైదరాబాద్ నుంచి డొమెస్టిక్, ఇంటర్నేషనల్ విమానాల కనెక్టివిటీని పెంచనుంది. తెలంగాణ అభివృద్ధికి టాటా గ్రూప్ కీలకమైన భాగస్వామ్యం అందిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. వివిధ రంగాలలో పెట్టుబడులు పెడుతున్న టాటా గ్రూప్ నకు తగిన సహకారం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వ ఐటీఐలలో అధునాతన నైపుణ్య కేంద్రాల ఏర్పాటుకు టీటీఎల్ భాగస్వామ్యం పంచుకోవటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీలను నెలకొల్పేందుకు చొరవ చూపాలని సీఎం టాటా గ్రూప్ ను స్వాగతించారు. తమ గ్రూప్ పెట్టుబడులకు తెలంగాణ వ్యూహత్మకమైన కేంద్రంగా ఉందని, వీలైనంత మేరకు రాష్ట్రంలో తమ గ్రూప్ వ్యాపారాలను రాష్ట్రంలో విస్తరిస్తామని టాటా సన్స్ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ అన్నారు. కొత్త ప్రభుత్వంతో కలిసి పని చేయాలనే ఆసక్తితో ఎదురు చూస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో పరిశ్రమలు, వాణిజ్యం. ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్, ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ స్పెషల్ సెక్రెటరీ విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**పెట్టుబడులకు క్యూ సెంట్రియో ఆసక్తి**

ఐటీ డెవెలప్ మెంట్, సర్వీసెస్ అందించే క్యూ సెంట్రియో కంపెనీ తెలంగాణలో తమ కార్యకలాపాలను విస్తరించనుంది. దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సదస్సులో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో కంపెనీ ప్రతినిధి ఎలమర్తి సమావేశమయ్యారు. ఆయిల్ అండ్ గ్యాస్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ట్రావెల్ అండ్ హాస్పిటాలిటీ, ఆటోమోటివ్, అగ్రికల్చర్ మరియు ఇంజినీరింగ్ వంటి రంగాలలో అత్యాధునిక ఐటీ సేవలు అందించటంతో ఈ కంపెనీకి ప్రత్యేక గుర్తింపు ఉంది. అమెరికా, ఆసియా పసిఫిక్ రీజియన్లో ఇప్పటికే కార్యకలాపాలను విస్తరించింది. అర్టిఫియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ ప్రాసెస్ అటోమేషన్, మెషిన్ లర్నింగ్, బ్లాక్ చైన్ సొల్యూషన్ వరకు వివిధ అధునాతన సాంకేతిక సేవలను ఈ సంస్థ అందిస్తోంది. కంపెనీ విస్తరణలో భాగంగా హైదరాబాద్ పరిధిలో దాదాపు 1000 ఉద్యోగాల కల్పనను లక్ష్యంగా ఎంచుకుంది. వ్యాపార అవకాశాలు, పర్యావరణ అనుకూలతలున్నందున హైదరాబాద్ లో పెట్టుబడులు పెట్టేందుకు ఈ సంస్థ ఆసక్తిని ప్రదర్శించింది. తగిన సహాయ సహకారాలు అందించాలని ప్రభుత్వాన్ని కోరింది.

**రూ.231.5 కోట్లతో హెల్త్ కేర్ డివైజెస్ తయారీ కేంద్రం**

యూకేకు చెందిన ప్రముఖ వైద్య పరికరాల తయారీ సంస్థ సర్జికల్ ఇన్‌స్ట్రుమెంట్స్ గ్రూప్ హోల్డింగ్స్ (SIGH) హైదరాబాద్ లో తమ మ్యానుఫాక్చరింగ్ యూనిట్ నెలకొల్పేందుకు ముందుకొచ్చింది. ఇప్పటి వరకు దేశంలో తయారు చేయని పలు సర్జికల్ పరికరాలను ఇక్కడ తయారు చేస్తారు. రాబోయే రెండు మూడు ఏండ్లలో అందుకు అవసరమయ్యే రూ.231.5 కోట్ల పెట్టుబడులు పెడుతామని ప్రకటించింది. ప్రపంచ వ్యాప్తంగా విస్తరించే ప్రణాళికలో భాగంగా ఈ కంపెనీ భారతీయ మార్కెట్‌లోకి అడుగుపెడుతోంది. ఈ ఫెసిలిటీ ఏర్పాటుతో హెల్త్ కేర్ రంగంలో తెలంగాణ మరో ముందడుగు వేయనుంది.

## “నేను ఓ రైతు బిడ్డను.. వ్యవసాయం మా సంస్కృతి..”

**– పవర్‌ఫుల్‌స్పీచ్‌తో అదరగొట్టిన రేవంత్**

తెలంగాణకు పెద్దుబడులే లక్ష్యంగా సాగుతోన్న సీఎం రేవంత్ రెడ్డి దావోస్ పర్యటనలో భాగంగా.. పవర్ ఫుల్ స్పీచ్ ఇచ్చారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరంలో భాగంగా "ఫుడ్ సిస్టమ్ అండ్ లోకల్ యాక్షన్" అనే అంశంపై మాట్లాడిన రేవంత్ రెడ్డి.. రైతుల సమస్యలు, అందుకు చేపట్టాల్సిన చర్యలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. "నేను ఓ రైతు బిడ్డను.. వ్యవసాయం మా సంస్కృతి.." అంటూ మొదలు పెట్టిన రేవంత్ రెడ్డి.. సమాజానికి ఎంతో సాయం చేస్తున్న అన్నదాతలకు ప్రపంచం అంతా అండగా నిలవాల్సిన సమయం వచ్చిందని తెలిపారు. తెలంగాణలోని ఓ మారుమూల గ్రామంలోని రైతు కుటుంబం నుంచి వచ్చిన తనకు.. అన్నదాతల కష్టాలు తెలుసని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. అయితే.. భారతదేశంలో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో ఉందని.. రైతుల ఆత్మహత్యలు అనేది అతి పెద్ద సమస్యగా మారిందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. బ్యాంకు రుణాలు రాక, ఆధునిక సాంకేతిక పద్ధతులు అందుబాటులో లేకపోవడంతో అన్నదాతలు సరైన లాభాలు గడించలేకపోతున్నారని వివరించారు. తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం.. రైతు ప్రభుత్వమని స్పష్టం చేశారు. అన్నదాతలకు ప్రభుత్వమే రైతు భరోసా పేరుతో పెట్టుబడి సాయం అందిస్తోందని పేర్కొన్నారు. అన్నదాతలకు కార్పొరేట్ సంస్థల తరహాలో లాభాలు వస్తే ఆత్మహత్యలనేవే ఉండవని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. అలా జరిగినప్పుడు రైతులు ఆత్మహత్యలను 99 శాతం నివారించగలమని స్పష్టం చేశారు. రైతులకు గిట్టుబాటు ధరతో పాటు మంచి లాభాలు రావాలన్నది తన స్వప్నమని స్పీచ్ ద్వారా వెల్లడించారు. ప్రపంచ దేశాలు అన్నదాతలకు అండగా ఉండి.. వ్యవసాయ రంగానికి చేయూతనివ్వాలని సదస్సులో పాల్గొన్న పెద్దలకు రేవంత్ రెడ్డి రిక్వెస్ట్ చేశారు. రేవంత్ రెడ్డి స్పీచ్‌కు సదస్సులో పాల్గొన్న నేతలు చప్పట్లతో అభినందనలు తెలిపారు.

# బీజేపీ జిల్లా అధ్యక్షుల మార్పు

**మొదటిపేజీ తరువాయి**

గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. కొత్తగా నియమితులైన జిల్లా అధ్యక్షులకు.. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫోన్ చేసి సమాచారమందించారు.

**కొత్తగా నియమితులైన ఆరు మోర్చాల అధ్యక్షులు**

- ఎస్టీ మోర్చా- కల్యాణ్ నాయక్
- ఎస్సీ మోర్చా- కొండేటి శ్రీధర్
- యువ మోర్చా- మహేందర్
- ఓబీసీ మోర్చా- ఆనంద్ గౌడ్
- మహిళా మోర్చా- డాక్టర్ శిల్పా
- కిసాన్ మోర్చా - పెద్దోళ్ల గంగారెడ్డి

**కొత్త అధ్యక్షులు వీరే..**

- నిజామాబాద్- దినేష్ కుమార్
- పెద్దపల్లి - చందుపట్ల సునీల్
- సంగారెడ్డి- గోదావరి అంజిరెడ్డి
- సిద్దిపేట- మోహన్ రెడ్డి
- యాదాద్రి- పాశం భాస్కర్
- వనపర్తి- డి. నారాయణ
- వికారాబాద్- మాధవరెడ్డి
- నల్గొండ- డాక్టర్ వర్షిత్ రెడ్డి
- ములుగు- బలరాం
- మహబూబ్ నగర్- పీ శ్రీనివాస్ రెడ్డి
- వరంగల్- గంట రవి
- నారాయణపేట- జలంధర్ రెడ్డి

# మేడారం జాతరకు కూడా..

# మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం

**మొదటిపేజీ తరువాయి**

ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, రంగారెడ్డి కలెక్టర్ కే. శశాంక్, జడ్పి చైర్మన్ తీగల అనితారెడ్డి, తుర్కయంజాల్‌మున్సిపల్ చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ రాంరెడ్డి, ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ బుద్ధా ప్రకాశ్, ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాస రాజు, జేటీసీ లు రమేష్, మమతా ప్రసాద్, ఎమ్మెల్సీలు ఎగ్గే మల్లేశం, డీటివో వేణు, ఆర్టీవో రఘునాధ్ గౌడ్, దయానంద్, రామోజీ సంస్థల విజయేశ్వరి, తదితరులు పాల్గన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌కి పూర్ణకుంభంతో పురోహితులు ఘన స్వాగతం పలికారు. కార్యాలయ ప్రారంభం అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే రంగారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. రవాణా శాఖ అధికారులతో కలిసి రోడ్ సేఫ్టీ పోస్టర్ ని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. 6 ఎకరాల స్థలం లో రామోజీ సంస్థల సహకారంతో 2.5 కోట్ల తో ఆర్టీవో కార్యాలయం ప్రారంభించుకున్నామన్నారు. 2014లో 71 లక్షల వాహనాలు ఉంటే ఇప్పుడు కోటి 60 లక్షల వాహనాలు దాటాయన్నారు. రోడ్ సేఫ్టీ కార్యక్రమాన్ని ప్రారంభించుకున్నామని, వాహనాల సంఖ్య పెరుగుతుండడంతో రోడ్ సేఫ్ట్ కార్యక్రమాలు ముఖ్యమైనవన్నారు.

‘గత సంవత్సరం 22 వేల రోడ్డు ప్రమాదాలు జరిగితే 3 వేల మంది మృతి చెందారు.. రవాణా శాఖ కార్యాలయంలో లైసెన్స్, ఇన్సూరెన్స్, ఇతర సేవలు అందిస్తున్నాం.. రవాణా శాఖ కి సంబంధించి డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ ఇతర సేవలు భవిష్యత్ లో మరింత వేగంతో ముందుకు తీసుకుపోతామని ఆయన తెలిపారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థులుగా..

# మహేశ్ గౌడ్, ‘బల్మూరి’ నామినేషన్

**మొదటిపేజీ తరువాయి**

తదితరులున్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి తెలంగాణ ఇన్‌చార్జి దీపా దాస్ మున్షీ, ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి తదితరులు కూడా హాజరయ్యారు. నామినేషన్ల సందర్భంగా అసెంబ్లీ వద్దకు భారీ సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు తరలివచ్చారు. హుజూరాబాద్ ఎమ్మెల్యేగా ఎన్నికైన పాడి కౌశిక్ రెడ్డి, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తమ ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేసిన విషయం తెలిసిందే. వీరి స్థానాన్ని భర్తీ చేసేందుకు ప్రస్తుతం ఎన్నికలు నిర్వహిస్తున్నారు. తాము పోటీలో ఉండబోమని బీఆర్ఎస్ ఇదివరకే ప్రకటించింది. దీంతో ఈ రెండు స్థానాలకూ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగే అవకాశం ఉంది.

**కష్టపడి పనిచేసే వారికే గుర్తింపు: ఉత్తమ్**

కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి కచ్చితంగా గుర్తింపు ఉంటుందని ఇరిగేషన్‌శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. నామినేషన్ల సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమాల్లో పాల్గొన్న బల్మూరి వెంకట్ కు, పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న మహేశ్ కుమార్ గౌడ్ కు అందుకే ఎమ్మెల్సీలుగా అవకాశం దక్కిందన్నారు.

**అభ్యర్థుల బయోడేటా**



పేరు : బల్మూరి వెంకట నర్సింగరావు
తండ్రి: మదన్‌మోహన్‌రావు
పుట్టిన తేదీ : నవంబర్ 2, 1992
విద్యార్హత: ఎంబీబీఎస్
స్వగ్రామం: తారుపల్లి, కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా
సామాజిక వర్గం: ఓసీ (వెలమ)

**బొమ్మ మహేశ్‌కుమార్ గౌడ్**

తండ్రి: బి.గంగాధర్ గౌడ్
పుట్టిన తేదీ: ఫిబ్రవరి 24, 1966
విద్యార్హత: బీకాం
స్వగ్రామం: రహత్‌నగర్, భీంగల్ మండలం, నిజామాబాద్ జిల్లా
సామాజిక వర్గం: బీసీ (గౌడ)

# బీజేపీ యాదాద్రి జిల్లా ఉపాధ్యక్షుడిగా

# కన్నెకంటి వెంకటేశ్వర చారి

**పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని వెల్లడి**

**రామన్నపేట, విశాల భారతి:**

యువ నాయకుడు కన్నెకంటి వెంకటేశ్వరచారి బీజేపీ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షుడిగా నియామకమయ్యారు. గురువారం నిర్వహించిన సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు అధ్యక్షుడు పీవీ శ్యామ్ సుందర్ రావు సూచన మేరకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దాసరి మల్లేశం వెంకటేశ్వర చారికి నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, నకిరేకల్ అసెంబ్లీ కన్వీనర్ మైళ్ల నరసింహా, కో కన్వీనర్ మద్దూరి ప్రభాకర్ రావు, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొమ్ము యాదయ్య, సీనియర్ నాయకులు కట్కూరి భిక్షపతి, సిందం లింగయ్య, కూనూరు సుధాకర్, కడగంచి జంగయ్య, గొరిగె బీరప్ప, కానుగంటి అంజయ్య,



ఏలూరి రవి యాదవ్, లక్ష్మణ్, చిన్నపాక స్వామి, అంజయ్య, శుభకోటి శశి కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు..



# బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు..

# కాంగ్రెస్ లోకి వస్తమంటున్రు..

**ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

విశాల భారతి, స్టేట్‌బ్యూరో:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పని చేసి 20 ఏండ్ల కాంగ్రెస్ పార్టీకి నాంది పలుకాలన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. జనవరి 18వ తేదీ గురువారం తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ ఐఎన్‌టియుసి 2024 డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రులు వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐదేండ్లలో రాష్ట్రంలో ఉన్న అన్ని సమస్యలు తీరుస్తామన్నారు. గత పదేండ్లలో ఒక కేసీఆర్ కుటుంబం మాత్రమే బాగుపడిందని, బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ ప్రజలు నిర్బంధాలకు గురయ్యారన్నారు. పనికిరాని పవర్ ప్లాంట్ కు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారని మండిపడ్డారు. విద్యుత్ డిస్కంలను నష్టాల్లోకి నెట్టేశారని అన్నారు. కేసీఆర్ కాదు.. బావ బావమరదులు కేటీఆర్, హరీష్ రావులకు మతి భ్రమించిందని మంత్రి వెంకట్ రెడ్డి అన్నారు. మేం తలుచుకుంటే బీఅర్ఎస్ ను ఆరు ముక్కలు చేస్తామని ఆయన హెచ్చరించారు. బీఅర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లోకి వస్తామంటున్నారని..కానీ, మేము తీసుకుంటలేమన్నారు. ప్రజల ఆశీర్వాదం ఉంటే 20 ఏండ్లు పరిపాలిస్తామని అన్నారు. రానున్న రోజుల్లో బీఅర్ఎస్ పార్టీకి గట్టి బుద్ధి చెబుతామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily
3
శుక్రవారం,
19.01.2024
హైదరాబాద్



## గుంత పూడ్చండి

**భద్రాచలం, విశాలభారతి:** అంబేద్కర్ సెంటర్ హైవే భారీ వాహనాల రాపిడికి జంక్షన్లో భారీగా గుంత పడి ఉండటం వలన వాహనదారులు ఆ ఆ గొంతులో పడి బండి అదుపుతప్పడం వలన అనేక ప్రమాదాలకు గురవేందుకు ఆ గుంత కారణంగా ఉంటుందని తక్షణమే అధికారులు స్పందించి ఆ గుంతను పోచాలని లేదంటే ఆ గుంతలో పడి వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఉన్నాయని పలు వాహనదారులు ఆవేదన చెందారు. సంబంధిత అధికారులు యుద్ధ ప్రాతిపదికన ఆ గుంతను పోచి ప్రమాదాలను నివారించాలని వాహనదారులు విజ్ఞప్తి చేశారు.

# బియ్యం లబ్ధిదారులకు చేరాలి

- వీటితో అక్రమ వ్యాపారం చేస్తే పీడీ యాక్ట్ తప్పదు
- రాహుల్ హెగ్డే ఐపీఎస్, ఎస్పీ సూర్యాపేట

**సూర్యాపేట, విశాలభారతి:** ప్రభుత్వం ఒక మంచి లక్ష్యం, ఉద్దేశ్యంతో పేద ప్రజల సంక్షేమం కోసం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పిడిఎస్ బియ్యం ను అందిస్తుందని, అవి లబ్ధిదారులకు చేరాలని, వీటి పంపిణీలో అక్రమాలకు పాల్పడ్డా, అక్రమ మార్గంలో అమ్మకాలు నిర్వహించినా , రీసైక్లింగ్ చేసినా అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని పి.డి యాక్ట్ చట్టం సైతం నమోదు చేస్తామని సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఐపీఎస్ హెచ్చరించారు. అక్రమ రవాణాను క్షేత్ర స్థాయిలో అరికట్టడానికి సంబంధిత అధికారులతో సమన్వయంతో నిరంతరం కృషి చేస్తున్నామని, పిడి ఎస్ బియ్యం అందించే మిల్లర్లపై, అంతరాష్ట్ర ట్రాన్స్పోర్ట్ పై పోలీస్ నిఘా ఉన్నదని అన్నారు.



ప్రభుత్వ లక్ష్యం నెరవేరడానికి ప్రభుత్వ పంపిణీ వ్యవస్థ రేషన్ డీలర్లు, మిల్లర్లు బాధ్యతగా పని చేయాలని తెలిపినారు. ప్రభుత్వ పంపిణీ బియ్యాన్ని (పిడిఎస్ రైస్) లబ్ధిదారుల నుండి తక్కువదరకు కొనుగోలు చేసి బహిరంగ మార్కెట్ నందు ఎక్కువ ధరకు అమ్ముతున్నట్లు సమాచారం ఉన్నదని, దీనిపై రేషన్ డీలర్లు, మిల్లర్లపై పూర్తి స్థాయిలో నిఘా ఉంచామని తెలిపారు. అక్రమార్కులపై కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని, సమాచార వనరులు బలోపేతం చేయబడ్డాయని,అంతరాష్ట్ర బార్డర్ పరిసర ప్రాంతంపై ప్రత్యేక నిఘా పెట్టామని తెలిపారు. అక్రమ వ్యాపారం, అక్రమ రవాణా జరగకుండా నిర్మూలించడం పై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగినది అన్నారు. అక్రమ వ్యాపారాలు, అసాంఘిక చర్యలు ఎక్కువగా జరుగుతున్నాయని ప్రజల నుండి ఫిర్యాదులు, సమాచారం వస్తుందని, పోలీసు సిబ్బంది సమాచారాన్ని సేకరించాలని , వ్యాపారం చేసేవారు ఎలాంటి వారు ఉన్నా వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి అని సిబ్బందిని, అదికారులను ఆదేశించారు.





## విహెచ్పియస్ కమిటీ ఎన్నిక

**నడిగూడెం, విశాలభారతి:** మండల వికలాంగుల హక్కుల పోరాట సమితి నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ సూర్యాపేట జిల్లా ఇంచార్జ్ తూరుగంటి అంజయ్య, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో వీహెచ్ పి ఎస్, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి, ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ కు అనుబంధ సంఘంగా పనిచేస్తున్న వి హెచ్ పి ఎస్ ను బలోపేతం చేసే విధంగా నూతన మండల కమిటీలు వేస్తున్నట్లు తెలిపారు. వీ హెచ్ పి ఎస్ నూతన మండల కమిటీ అధ్యక్షుడిగా వల్లాపురం గ్రామానికి చెందిన నూకపంగు గురవయ్య ను మండల ప్రధాన కార్యదర్శిగా తూము వెంకటేశ్వర్లను ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు తెలిపారు. మండలంలో అన్ని గ్రామాలలో గ్రామ కమిటీలు పూర్తి చేయాలని వారిని కోరారు.ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## సదస్సును జయప్రదం చేయండి

**సిఐటియు, వ్య కాస నేతల పిలుపు**

**సూర్యాపేట, విశాలభారతి:** ఈనెల 19న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగే కార్మిక, కర్షక ఐక్యత జిల్లా సదస్సును జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 1982లో సీఐటీయూ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆనాటి ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సమ్మె చేయడం జరిగిందని ,సమ్మె పట్ల తమిళనాడు ప్రభుత్వం క్రూరంగా వ్యవహరించి పదిమంది కార్మికులను పొట్టన పెట్టుకున్నదని విమర్శించారు. ఈ సమ్మె పోరాట స్ఫూర్తిగా ప్రతి సంవత్సరం జనవరి 19న కార్మిక,కర్షక దినంగా పాటించాలని సంఘాలు పిలుపునిచ్చాయని అందులో భాగంగా ఈనెల 19న సూర్యాపేట జిల్లా కేంద్రంలో మూడు సంఘాల ఆధ్వర్యంలో కార్మిక,కర్షక ఐక్యత జిల్లా సదస్సును నిర్వహిస్తున్నామన్నారు. ఈ జిల్లా సదస్సుకు కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు,అధిక సంఖ్యలో హాజరై సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి వీరబోయిన రవి, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం. రాంబాబు, వ్యవసాయ కార్మిక సంఘంజిల్లా సహాయ కార్యదర్శి పులుసు సత్యం పాల్గొన్నారు.

## స్పెషల్ డ్రైవ్ ని సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్**

**సూర్యాపేట, విశాలభారతి:** భారత ఎన్నికల సంఘం సూచనల మేరకు జిల్లాలో ఈ నెల 20, 21 తేదీలలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ2024 పై స్పెషల్ క్యాంపైన్ డేస్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ ఒక ప్రకటనలో తెలిపారు. ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించ బడినందున బూత్ లెవల్ అధికారులు తేదీ 20.1.2024, 21.1.2024 రెండు రోజులు ఆయా పోలింగ్ కేంద్రాలలో సంబంధిత ఫారం లతో ఉదయం 10.00 గంటల నుండి అందుబాటులో ఉంటారని తెలిపారు. యువత తేదీ.1.1.2024 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు, ఓటరుగా నమోదు కానీ వారు, ఓటరు జాబితాలో పేరు అలాగే చిరునామా తదితర సవరణల అవకాశం కల్పించ



డం జరిగిందని తెలిపారు. అదేవిదంగా శాసన సభా నియోజక వర్గంలోని ఒక పోలింగ్ కేంద్రం నుండి మరియొక కేంద్రంనకు మార్పు , ఇతర శాసన సభా నియోజక మార్పిడి పై అభ్యఅంతరాల దరఖాస్తులు స్వీకరిస్తారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## క్యాలెండర్ ఆవిష్కరణ

**నడిగూడెం, విశాలభారతి:** కేజీబీవీ పాఠశాల ప్రాంగణంలో 2024వ సంవత్సరపు పి ఆర్ టి యు సంఘం నూతన క్యాలెండర్ ను పి ఆర్ టి యు నడిగూడెం మండల శాఖ అధ్యక్షులు కాంపెల్లి గోపిరెడ్డి ప్రధాన కార్యదర్శి బానోతు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సామినేని శ్రీనివాసరావు, మండల అసోసియేట్ అధ్యక్షులు సాదు బ్రహ్మానందం మండల మహిళా ఉపాధ్యక్షురాలు ఆర్ శైలజ, మండల కార్యదర్శి చిన్నపంగు వెంకటేశ్వర్లు, ఎం.శ్రీకళ ఏ. చైతన్య, డి. సరళాదేవి, బత్తిని శ్రీనివాసరావు, ఎస్ కే మీరాజుద్దీన్, జి వెంకటేశ్వర్లు, కే అహల్యాదేవి, యరగాని వెంకన్న, వీసాల కోటయ్య, కే వెంకటరమణ, పాఠశాల ఎస్ ఓ వెంకటరమణ,బి విజయ పి అనిత,ఎండి కనీస్ ఫాతిమా, సిహెచ్ సునీత, పి ఊర్మిళ, ఎస్ అనిత,కే శైలజ, ఎం స్వాతి,జి సంధ్యారాణి,బి గంగాభవాని, పి ఆర్ టి యు సంఘ కార్యకర్తలు పాల్గొన్నారు.



## అద్దంకి దయాకర్ కి ఎమ్మెల్సీ ఇవ్వాలి

**మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పాల్ రాజు**

**భద్రాచలం, విశాలభారతి:** ఏఎంసి కాలనీలోమాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు పౌల్ రాజ్ మాట్లాడుతూ అద్దంకి దయాకర్ కి ఎమ్మెల్సీ ఇచ్చినట్టే ఇచ్చి మళ్లీ వెనక్కి తీసుకోవడం జరిగిందని దీన్ని మాల మహానాడు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేధావి అయినఅద్దంకి దయాకర్ కి ఎమ్మెల్సీ ఇవ్వకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన చెందారు అంతేకాకుండా మాలల మనోభావాలు దెబ్బతిన్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచించి మాల సామాజిక వర్గానికి చెందిన మేధావి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అద్దంకి దయాకర్ కి ఎమ్మెల్సీ ఇచ్చి మాలల ఆత్మగౌరవాన్ని కాపాడాలని ఆయన అన్నారు. కుసుమ, మంజువాని, అల్లాడి సత్యవతి, సుహాసిని, మేరీ రాజు కొంగ సాగర్ శేఖర్, దర్శన్ బాబు పాల్గొన్నారు.



## ఉత్తమ ఫలితాలకై కృషి చేయాలి

**పాఠశాలల ను సందర్శించిన డీఈవో**

**చిట్యాల, విశాలభారతి:** ఉపాధ్యాయులు సమయ పాలన పాటిస్తూ అంకితభావంతో పనిచేసి ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి తెలిపారు.చిట్యాల పట్టణం లోని జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాల, భవిత కేంద్రాన్ని డీఈవో ఆకస్మికంగా సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో తొలిమెట్టు కార్యక్రమాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని విద్యార్థులకు చదవడం, రాయడం ,గణిత ప్రక్రియలు ప్రతి ఒక్క విద్యార్థి చేసేలా ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేయాలని పేర్కొన్నారు. ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు లక్ష్య కార్యక్రమాన్ని అమలు చేస్తూ వందశాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని పేర్కొన్నారు. భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలతో వాళ్ల తల్లిదండ్రులతో మాట్లాడారు. వీరి పట్ల ప్రత్యేక శ్రద్ధ ప్రత్యేక ప్రేమానురాగాలు చూపాలని పేర్కొన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనం అమలు పై పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల హెచ్.ఎం కే.కరుణాకర్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల హెచ్ ఎం జి.స్లివమ్మ భవిత కేంద్రం ఉపాధ్యాయురాలు ఏ. గీత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## విలన్స్ పాత్రలకు ఆ పేర్లు పెట్టడం సరికాదు

- వెంటనే ఆ పేర్లను తొలగించాలి
- లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తాం

**మోతె, విశాలభారతి:** గుంటూరు కారం సినిమాలో విలన్స్ పాత్రలకు మార్క్స్ లెనిన్ పేర్లు పెట్టడం సమంజసం కాదని వెంటనే ఆ పేర్లను తొలగించాలని, లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు హెచ్చరించారు. గురువారం మోతె మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేధావి అయినటువంటి కార్ల్ మార్క్స్ మొత్తం ప్రపంచంలోనే దోపిడి వ్యవస్థ పోవాలని, కార్మిక వర్గ రాజ్యం రావాలని సమ సమాజ స్థాపన కోసం తన జీవితాన్ని త్యాగం చేస్తూ మార్క్సిజం ప్రపంచానికి చాటడం జరిగిందన్నారు. పెట్టుబడి దారి గ్రంధాన్ని రచించి పెట్టుబడి గ్రంథం ద్వారా పెట్టుబడుదారుల దోపిడీ మూలాన్ని శ్రామిక వర్గానికి నేర్పించిన చరిత్ర మార్క్స్ ది అన్నారు. ఆయన రాసిన మార్క్స్ అనువాదించుకొని ప్రపంచంలో అనేక దేశాలో కార్మిక వర్గ రాజ్యాలను స్థాపించుకున్నారని గుర్తు చేశారు. ప్రపంచ అత్యున్నత మేధావి గా ఉన్న ఆయనను ఈ మధ్యకాలంలో దర్శకుడు త్రివిక్రమ్ మహేష్ బాబు హీరోగా నటించిన సినిమా గుంటూరు కారం సినిమాల్లో విలన్ గా నటించిన జగపతిబాబుకు ఆయన పేరు పెట్టడం దుర్మార్గమైన చర్య అని వెంటనే దర్శకుడు,నటుడు మహేష్ బాబు ప్రజలకు క్షమాపణ చెప్పి ఆ సినిమాల్లో నుండి విలన్ కు పెట్టిన మార్క్స్ పేరును వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్ రెడ్డి, మండల కమిటీ సభ్యులుగుంట గాని ఏసు, కక్కిరేణి సత్యనారాయణ, గుగులోతు కృష్ణ, చర్లపల్లి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిటిజన్ బుడ్డిని సద్వినియోగం చేసుకోవాలి



**అదనపు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక**

**సూర్యాపేట, విశాలభారతి:** జిల్లాలో పౌర సేవల కొరకు సిటిజన్ బుడ్డి యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక తెలిపారు. గురువారం స్థానిక 14,36 వార్డులలో మున్సిపల్ కమిషనర్ రామనుజుల రెడ్డి తో కలసి పర్యటించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఐదు మున్సిపాలిటీ లలో సిటిజన్ బుడ్డి ద్వారా పౌర సేవలు, ఫిర్యాదులు, ఆన్లైన్ సర్వీసెస్, పన్నుల చెల్లింపులు, ప్రకటనలు, సలహాలు, సూచనలు తదితర అంశాలపై తెలుసుకోవచ్చని శానిటేషన్, నీటి సరఫరా, వీది లైట్ల సమస్యలు ఉంటే ఫిర్యాదులు అందిన వెంటనే పరిష్కరించ బడునని ఆమె తెలిపారు. సిటిజన్ బుడ్డి ద్వార సమస్యల పై పిర్యాదు చేయాలని ఆమె సూచించారు.



## రాముడి అక్షింతలు పంపిణీ

**మరిపెడ, విశాలభారతి :** అయోధ్యలోని శ్రీరామజన్మ భూమి పూజిత అక్షిం తలను మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో స్థానిక రామభక్తుల ఆధ్వర్యంలో గువారం ఇంటిం టికి వితరణ చేశారు. ముందుగా శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ నుంచి గ్రామానికి వచ్చిన రాములోరి అక్షింతలు పువ్వాడ హరి ప్రసాద్ స్వీకరించారు. ఈ సందర్భంగా రామభక్తులకు మహిళలు మంగళహారతులు పట్టి భక్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో రాముడి అక్షింతల కళశాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాజాభజంత్రీల నడుమ జై శ్రీరాం జైజై శ్రీరాం అంటూ నినాదాలు చేస్తూ శోభాయాత్రగా ఇంటింటికి వెళ్లారు. బొట్టు పెట్టి అక్షింతలు అందజేశారు. వీటిని ఇంటి పూజా మందిరంలో ఉంచాలని, అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రతిష్టాన రోజైన జనవరి 22 సాయంత్రం అక్షింతలు శ్రీరాముడి పటం వద్ద అక్షింతలు ఉంచి దీపారాధనతో పూజలు చేయాలని వారు కోరారు. భక్తులు బింగి రమేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలన్నారు. అయోధ్య రామ మందిర అక్షింతలను ప్రతి ఇంటికి చేర్చడం ఆనందదాయకమన్నారు. ప్రతి ఇంటికి అక్షింతలు చేరవేసే కార్యక్రమంలో ప్రజలంతా పాలుపంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామభక్తులు పువ్వాడ వాసు , గర్రెపెల్లి శ్రీనివాస్, ఎనుగుతల వెంకటరమణ ,మేడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## కామ్రేడ్ గంగాచారికి నివాళులు

**నడిగూడెం, విశాలభారతి:** ఇటీవల గుండెపోటుతో మరణించిన మండల కేంద్రానికి చెందిన కామ్రేడ్ గంగాచారి కి తోటి లారీ యూనియన్ నాయకులు నివాళులు. అర్పించారు.గురువారం మండల కేంద్రంలోని గంగాచారి నివాసంలో జరిగిన దిశ దిన కర్మలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలనేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లారీ యూనియన్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ కోరట్ల శ్రీను మాట్లాడుతూ తన తోటి కార్మికుడు మృతి చెందటం ఎంతో బాధాకరమని అతను ఎంతోమందికి డ్రైవర్ వృత్తిలో ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. అతని సారథ్యంలో మండల కేంద్రంలో ఎంతోమంది డ్రైవర్లుగా తయారయ్యారని తెలిపారు. కార్యక్రమంలో లారీ డ్రైవర్లు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



## మహనీయుడు ఎన్టీఆర్

**తెదేపా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వరరావు**

**కోదాడ, విశాల భారతి:** తెలుగుజాతికి గుర్తింపు తెచ్చిన మహనీయుడు ఎన్టీఆర్ అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వరరావు అన్నారు. గురువారం ఎన్టీఆర్ 28వ వర్ధంతి సందర్భంగా పార్టీ నాయకులు, శ్రేణులతో కలిసి పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్డు వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ అవకాశాలు ఇచ్చినా సమసమాజవాది మహిళలకు సమాన హక్కులు కల్పించిన అభ్యుదయవాది అనీ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అని చాటిచెప్పిన మహనీయుడు అని కొనియాడారు. రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నంబూరు సూర్యం, రాష్ట్ర కార్యదర్శి భయ్యా నారాయణ, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కోదాటి గురవయ్య పాల్గొన్నారు.

# 6 గ్యారెంటీలు అర్హులందరికీ అందుతాయి

**ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీరెడ్డి**

**పాలకుర్తి, విశాలభారతి:** అర్హులందరికీ 6 గ్యారెంటీలు తప్పక అందుతాయని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి స్పష్టం చేశారు. పార్టీలకతీతంగా తమ ప్రభుత్వం పథకాలను అమలు చేస్తుందని అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ నేతలు, కార్యకర్తలతో వారు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్టీ నాయకులు, కార్యకర్తల సహకారంతోనే పాలకుర్తి గడ్డ మీద కాంగ్రెస్ జెండా ఎగురవేశామని అన్నారు. సమిష్టి కృషి వల్లే తాను ఎమ్మెల్యేగా గెలిచానని అన్నారు. రానున్న పంచాయతీ, పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ఇలాగే పని చేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లోని ప్రధాన సమస్యలను గుర్తించి తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. పాలకుర్తి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఓ ఆదర్శ నియోజకవర్గంగా తీర్చి దిద్దడమే తమ లక్ష్యమని అన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న నిజమైన లబ్దిదారులను గుర్తించి వారికి పథకాలు అందేలా వాలంటీర్లలా పని చేయాల్సిన బాధ్యత ప్రతి పార్టీ కార్యకర్తపై ఉన్నదని అన్నారు. 6 గ్యారెంటీలపై కొందరూ అసత్య ప్రచారం చేస్తున్నారని, వాటిని తిప్పి కొట్టాలని పార్టీ కేడర్ కు సూచించారు. హామీ ఇచ్చిన ప్రకారం 100 రోజుల్లో తమ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని మరోసారి స్పష్టం చేశారు.





## సెల్ టవర్‌ను నిలిపివేయాలి

- ఎంపీడీవో కు వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు
- గతంలో ఊర్లో సెల్ టవర్ నిర్మాణంలో ఉంది

**శాలిగౌరారం, విశాలభారతి:** ఊట్కూరు గ్రామంలో అక్రమంగా ప్రజలు నివసించే ఇండ్లమధ్య సెల్ టవర్ ను నిర్మించడాని ఖండిస్తూ, వెంటనే సెల్ టవర్ ను నిలిపివేయాలని గ్రామస్తులు ఎంపీడీవో కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో అక్రమంగా నిర్మిస్తున్న సెల్ టవర్ ను నిలిపివేయాలని గ్రామపంచాయతీ కార్యదర్శి తో పాటు మండలాధికారులను కోరినట్లు తెలిపారు ప్రజలకు రేడియేషన్ వచ్చి రోగాల బారిన పడతారని ఇంతకుముందే గ్రామంలో సెల్ టవర్ ఉన్నప్పటికీ అదే ప్రాంతంలో మరో సెల్ టవర్ ను తీసుకువచ్చి గ్రామస్తులను అనారోగ్య పాలు చేసేందుకు కంపెనీలు సిద్ధపడుతుండగా వాటికి అనుమతులు ఇచ్చి అధికారులు సైతం ప్రజలను రోగాల బారిన పడే విధంగా చేస్తున్నారని వెంటనే సెల్ టవర్ ను నిలిపివేయాలని ముక్తకట్టంగా గ్రామస్తులు ఎంపీడీవో కు వినతిపత్రం ఇచ్చి కోరారు.



## ప్రజాభిప్రాయ సేకరణ అడ్డుకుంటాం

**చిట్యాల, విశాలభారతి:** మండలంలోని వెలిమినేడు గ్రామపంచాయతీ పరిధిలోని ఎంపిఎల్ పరిశ్రమను విస్తరించడం కోసం 19వ తేదీన చేపట్టబోయే ప్రజాభిప్రాయ సేకరణను పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఆవుల అయిలయ్య యాదవ్ తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు వెంకటేష్ గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి లతో కలిసి మాట్లాడుతూ గతంలో ఈ పరిశ్రమను ఆశీర్వాద్ అనే పేరుతో నడిపేవారని,ఇక్కడి ప్రజలు పరిశ్రమ నుండి వెదజల్లే కాలుష్యం వల్ల అనేక ఇబ్బందులు గురయ్యారని, వ్యవసాయానికి సాగు చేయడానికి వీలు లేకుండా భూమి కలుషిత మైందని ,పశువులు,మూగజీవాలు చనిపోయాయని పరిశ్రమ వెదజల్లే కాలుష్యం తో భూగర్భ జలాలు కలుషితమై సాగు, త్రాగడానికి పనికిరాకుండా అయ్యాయని ప్రజలకు హాని తలపెట్టే ఏ పరిశ్రమ అయిన బిఆర్ ఎస్ పార్టీ అడ్డుకుంటుందన్నారు. ఈ కార్యక్రమం లో పార్టీ సీనియర్ నాయకులు కార్మిక విభాగం అధ్యక్షులు కొలను సతీష్, దేవిరెడ్డి సుధాకర్ రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు జింకల ప్రభాకర్, ఉపసర్పంచ్ లు బాతరాజు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## తెలుగువారి ఆత్మగౌరవాన్ని చాటిన వ్యక్తి ఎన్టీఆర్

**తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి రాపోలు నరసింహా**

**రామన్నపేట, విశాలభారతి:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ కీర్తిశేషులు శ్రీ నందమూరి తారకరామారావు 28 వ వర్ధంతి సందర్భంగా రామన్నపేట తెలుగుదేశం పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో రామన్నపేట సుభాష్ సెంటర్ వద్ద ఘనంగా నివాళులు అర్పించి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి రాపోలు నరసింహా, తెలుగురైతు రాష్ట్ర నాయకులు తాళ్లపల్లి సత్తిరెడ్డి మాట్లాడుతూ నందమూరి తారకరామారావు ఒక యుగ పురుషులు అని తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచ నలుమూలల చాటిచెప్పిన మహానుభావుడు అని బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం ఇవ్వాలని తెలుగుదేశం పార్టీని స్థాపించి 9 నెలలలోనే పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి రాజకీయాల్లో పెను మార్పులకు శ్రీకారం చుట్టిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో టి.యన్. యస్.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నకిరేకంటి గణేష్,తెలుగుయువత మండల అధ్యక్షులు మీర్జా ఫజల్ బేగ్,బి.సి సెల్ మండల అధ్యక్షులు పున్న వెంకటేశం, రైతు నాయకులు మామిడి పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ యుగ పురుషుడు

**మునగాల, విశాలభారతి:** మునగాల మండల పరిధిలోని నరసింహపురం గ్రామంలో ఘనంగా ఎన్టీఆర్ 28 వ వర్ధంతి కార్యక్రమం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు ముందుగా గ్రామంలో కళ్యాణ మండపం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి గజమాలను. వేసి తదుపరి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ.. తరాలు మారిన తరగని అభిమానాన్ని చూరగొన్న మహనీయుడు మహానుభావుడు యుగ పురుషుడు అన్న స్వర్గీయ నందమూరి తారకరామారావు ఎందరో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ యువకులను ప్రోత్సహించి నాయకులుగా అవకాశమిచ్చి. సామాన్యులకు సైతం రాజకీయాలను దగ్గర చేసిన మహోన్నత వ్యక్తి అని. సినీ రాజకీయ సామాజిక రంగాలలో తిరుగులేని శక్తిగా రాముడుగా కృష్ణుడిగా దుర్యోధనుడిగా అర్జునుడిగా ఏ పాత్రలోనైనా పరకాయ ప్రవేశం చేసి అలరించిన గొప్ప వ్యక్తిని తెలుగుజాతి ఖ్యాతిని దశదిశలా వ్యాపింపజేసి తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ఇనుమడింప చేసిన దార్శనికుడు అన్న స్వర్గీయ నందమూరి తారకరామారావు అని అన్నారు. కార్యక్రమంలో బొమ్మ చిన్న వెంకన్న, కారంగుల సైదులు భారీ లక్ష్మయ్య ,అయినాల వాసు ,అల్లి చిన్నరామయ్య , తోకల లక్ష్మయ్య ,చెరువుపల్లి శ్రీనివాస్ ,బొమ్మ అంజయ్య, కిన్నెర శ్రీను,మంద వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




## లిక్కర్ పట్టివేత

**ఇద్దరిపై కేసు నమోదు**

**మిర్యాలగూడ, విశాలభారతి:** పన్ను చెల్లించని గోవా స్టేట్ లిక్కర్ నిల్వలను దాడులు చేసి పట్టుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసి ఒకరిని రిమాండ్ కు తరలించినట్లు మిర్యాలగూడ ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు. గురువారం స్థానిక ఎక్సైజ్ స్టేషన్ లో వివరాలను వెల్లడించారు. మిర్యాలగూడ పట్టణంలోని రవీందర్ నగర్ కు చెందిన పున్నా రాకేష్, పున్నా శివ గోవా నుంచి (నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్) ను తెచ్చి అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు రవీందర్ నగర్ వద్ద వారి ఇంట్లో తనిఖీలు నిర్వహించి సిగ్నేచర్, యాంటీ క్విటీ, ఓల్డ్ మంక్, బ్లెండర్ ప్రైడ్ మొత్తం కలిపి 45 బాటిల్స్ స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. వారిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. శివ అనే వ్యక్తిని రిమాండ్ తరలించగా రాకేష్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ సమావేశం లో సీఐలు మహేశ్వర్ రెడ్డి, ఎస్సైలు రామకృష్ణ, లావణ్య, పర్వీన్ ఉన్నారు.

## యువకుడు ఆత్మ హత్య



**వాజేడు, విశాలభారతి:** మండల కేంద్రంలో చింతూరు గ్రామ పంచాయితీ లక్ష్మీపురం గ్రామంలో సోలం రాంబాబు సరస్వతి కొడుకు అయిన సోలం వంశి పురుగుమందు తాగిండు అనే విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు హుటా హుటిన అందుబాటులో ఉన్న ఆర్ఎంపీ డాక్టర్ దగ్గరికి తీసుకువెళ్లగా అప్పటికే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న వాజేడు ఎస్సై కేసు నమోదు చేసి పోస్టుమార్టం కోసం ఎటునాగారం ఏరియా ఆసుపత్రికి పంపించారు.



## క్యాండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**మరిపెడ, విశాలభారతి:** టీఎస్ యుటిఎఫ్ క్యాలెండర్ ని డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ గురువారం తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల కోసం ఎన్నో పోరాటాలు చేసిన చరిత్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఉందన్నారు. ఈ ప్రభుత్వం ఉద్యోగుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం కోసం తమవంతుగా సహకరిస్తానని ఆయన హామీ ఇచ్చారు సిపిఎస్ రద్దు జరిగే విధంగా తాను కృషి చేస్తానని ఆయన అన్నారు. అనంతరం వివిధ పాఠశాలలో క్యాలెండర్లు డైరీ ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నందిగామ జనార్ధనాచారి, టీఎస్ యుటిఎఫ్ మరిపెడ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, సిహెచ్ ప్రభాకర్, గోవర్ధన్,కోశాధికారి శ్యామ్, మంగు తదితరులు పాల్గొన్నారు.



## క్యాలెండర్ ఆవిష్కరణ

**కోదాడ, విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీ నూతన సంవత్సర క్యాలెండర్ ను కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఆవిష్కరించారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోదాడ మాజీ సర్పంచ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పారా సీతయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కొరకు ముద్రించిన క్యాలెండర్ ను పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆవిష్కరించారు. నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సహాయ సహకారాలు అందించాలని, అభివృద్ధి పథంలో ముందు నడవాలని ఎక్కడ ఎటువంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. సమస్య పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కందుల కోటేశ్వరరావు, పాలూరి సత్యనారాయణ, సైదా నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి, యాకూబ్, తోటశ్రీను, గంధం. యాదగిరి, షాబుద్దీన్, సన్నీరు మురళి, తదితరులు పాల్గొన్నారు.



## రామచంద్రనాయక్ కు సన్మానం

**మహబూబాబాద్, విశాలభారతి :** గత రెండు ఎన్నికల్లో సిపిఐ పార్టీ నాయకత్వం నా గెలుపు కోసం కష్టపడి పని చేశారని వారికి అన్ని విధాల సహకరిస్తానని శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు. కురవి మండల కేంద్రంలో సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో శాసనసభ ఎన్నికలలో ఘనవిజయం సాధించి ప్రభుత్వ విప్పుగా నియమితులైన డాక్టర్ రామచంద్రనాయక్ తొలిసారిగా పార్టీ కార్యాలయానికి విచ్చేసిన సందర్భంగా వారిని పార్టీ నాయకత్వం కు ఘనంగా శాలువాలతో సన్మానించి మెమొంటో బహుకరించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేద ప్రజల హక్కుల కోసం నిరంతరం ఎలాంటి స్వార్థం లేకుండా పదవుల కాంక్ష లేకుండా పనిచేస్తున్న కమ్యూనిస్టులు నిజంగా ఆదర్శనీయులని వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించడానికి చాయ శక్తుల ప్రయత్నిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు నెల్లూరు నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కరణం రాజన్న, మారగాని బాలకృష్ణ ,గంజి శేషాద్రి రెడ్డి రవి తదితరులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ చైర్మన్ గా నాగం జయసుధ సుధాకర్ రెడ్డి



**నూతనకల్, విశాలభారతి:** నూతనకల్ మండల పిఎసిఎస్ చైర్మన్ గా బుధవారం ప్రమాణ స్వీకారం చేసిన నాగం జయసుధ సుధాకర్ రెడ్డి . గత చైర్పర్సన్ సస్పెండు కావడంతో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశానుసారం నాగం జయసుధ సుధాకర్ రెడ్డికి బాధ్యతలు అప్పగించినట్లుగా సిఈఓ వెంకన్న తెలియ చేశారు. చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన జయసుధ సుధాకర్ రెడ్డిల ను యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా భారీ గజమాల, శాలువాతో సన్మానించారు . ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్లెం కృష్ణారెడ్డి, మండల యువజన కాంగ్రెస్ నాయకులు జటంగి గణేష్, ఇరుగు కిరణ్, కొరివి గంగయ్య,బంటు బద్రీ, బొల్క సైదులు యాదవ్ ముల్కలపల్లి గణేష్, కొంగల నరేష్, మరి కంటి అశోక్, మస్కపురం ప్రవీణ్, సాయి, పాల్వాయి దీలిప్, *బొల్లేద్దు నాగయ్య, మధు గౌడ్, నకిరేకంటి మధు, ఏర్పుకొండ సురేష్, రాము, మహేష్ తదితరులు పాల్గొన్నారు




## 'వడ్డెర వృత్తిదారుల క్యాలండర్ ఆవిష్కరణ'

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** తుర్కయంజాల్‌లో వడ్డెర వృత్తిదారుల సంఘం క్యాలండర్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. అనంతరం వడ్డెర వృత్తిదారుల సమస్యలపై ఆ సంఘం నేతలు వినతిపత్రం అందజేశారు. గుట్టలపై, క్వారీలపై వడ్డెర వృత్తిదారులకు పూర్తి హక్కులు ఇవ్వాలని వారు కోరారు. వడ్డెర వృత్తిదారులకు రుణాలు ఇవ్వాలని, అదేవిధంగా వడ్డెర ఫెడరేషన్‌కు చైర్మన్‌ను నియమించి నిధులు మంజూరు చేయాలన్నారు. బీమా సౌకర్యం, 50ఏళ్లు నిండినవారికి పెన్షన్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కుంచం వెంకటకృష్ణ, రాష్ట్ర అధ్యక్షులు ఇడగొట్టి సాయిలు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ దేరంగుల రామకృష్ణ, రాష్ట్ర నాయకులు కొమ్మరాజుల శ్రీనివాస్, గండికోట సత్యం, నర్ర పాండు, వరికుప్పల సుధాకర్, దేరంగుల బాలకృష్ణ, నర్ర శ్రీధర్, వాసు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పత్రికలు పనిచేయాలి

**కూకట్ పల్లి,విశాలభారతి:** వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు గృహములో గురువారం నవభూమి పత్రిక నూతన క్యాలెండర్ ను ఆయనచే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ నవభూమి పత్రిక ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా, నవతరానికి ఆదర్శంగా వ్యవహరిస్తుందని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నవభూమి పత్రిక కృషి చేయాలని యాజమాన్యాన్ని కోరారు. నియోజకవర్గ వార్తలను ప్రజలకు అందించడంలో ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నవభూమి పత్రిక ఇంచార్జ్ సీనియర్ జర్నలిస్ట్ భూమి శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్, దయాసాగర్, యాకన్న, కొండల్ రెడ్డి, రాము, రాజు, తిరుపతి రావు, కే వినోద్, దుర్గాప్రసాద్ రావు, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

విశాలభారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily
5
శుక్రవారం, 19.01.2024
హైదరాబాద్





# కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్యాసంస్థలు

- **ప్రభుత్వ నిధులతో పాటు సిఎస్ఆర్ నిధులతో పాఠశాలలకు నూతన భవనాలు**
- **వచ్చే నెలలో 10వ తరగతి విద్యార్థులకు మోటివేషన్ క్లాసులు, ఉచిత పరీక్ష సామాగ్రి పంపిణీ**
- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు,విశాలభారతి:** పటాన్ చెరు నియోజకవర్గంలో గత పది సంవత్సరాలుగా ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడంతో పాటు విద్యార్థులకు ఆధునిక వసతులతో ప్రభుత్వ పాఠశాలల భవనాలను నిర్మిస్తున్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు మండలం ఘనపూర్ గ్రామంలో గ్లాండ్ ఫార్మా పరిశ్రమ సహకారంతో నాలుగు కోట్ల 50 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనాన్ని గురువారం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో 10 సంవత్సరాల పాటు ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేయడంతో పాటు మన ఊరు మనబడి ద్వారా విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని తెలిపారు. గత ప్రభుత్వం చేపట్టిన సంస్కరణల మూలంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో అడ్మిషన్ల కోసం సిఫార్సులు చేయించుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. ఘనాపూర్ గ్రామంలో నిర్మించిన నూతన ప్రభుత్వ పాఠశాల భవనంలో విద్యార్థుల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉందని ఉపాధ్యాయులకు సూచించారు. నియోజకవర్గంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న 7000 మంది విద్యార్థులకు వచ్చే నెల మొదటి వారంలో మోటివేషనల్ క్లాసులు నిర్వహించబోతున్నామని తెలిపారు. దీంతోపాటు ప్రతి విద్యార్థికి పరీక్షా కిట్లు అందించబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్లాండ్ ఫార్మా పరిశ్రమ సిఎస్ఆర్ విభాగం అధిపతి రఘురామన్, ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, గ్రామ సర్పంచ్ కావ్య కాశిరెడ్డి, ఎంపీటీసీ నీనా చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ విట్టలయ్య, ఎంఈఓ రాథోడ్, రాఘవేంద్ర, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వర్ నాయక్, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.



# వివాదంలో గుంటూరు కారం

- **మడత కుర్చీ పాటను తక్షణమే తొలగించాలి**
- **పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ డిమాండ్.**

**మహబూబాబాద్ , విశాలభారతి:** కురవి మండల కేంద్రంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ.. మహేష్ బాబు కథానాయకుడిగా విడుదల అయిన గుంటూరుకారం సినిమాలో విలన్స్ కు మార్క్స్,లెనిన్ పేర్లు పెట్టి వారి పాత్రలను చెడుగా చూపెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము. అదేవిధంగా అసభ్యకరంగా రాసిన మడత కుర్చీ బూతు పాటని తక్షణమే సినిమాలో నుండి తొలగించాలని డిమాండ్ చేస్తున్నాము. సినిమా డైరెక్టర్ త్రివిక్రమ్ కు మతి భ్రమించింది. ప్రపంచ కమ్యునిస్టు విప్లవకారులు, మార్క్సిస్ట్ మహోపాధ్యాయుల పేర్లను ఈసినిమాలో విలన్స్ కి పెట్టి సమాజానికి తప్పుడు అవగాహన,తప్పుడు సంకేతాలు కల్పించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము. కారల్ మార్క్స్ ప్రపంచానికి కమ్యూనిజాన్ని పరిచయం చేసిన వ్యక్తి. శ్రామిక వర్గ సిద్ధాంతం "దాస్ కాపిటల్" రచించి ప్రపంచవ్యాప్తంగా శ్రామిక వర్గాన్ని విముక్తి చేయడానికి తన జీవితాన్ని ధారపోశాడు.అలాంటి మహానేతల పేర్లని గుంటూరుకారం సినిమాలో విలన్స్ కి పెట్టడం తీవ్రమైన అభ్యంతరకరం. అలాగే సినిమాలో అసభ్యకరంగా రాసిన మడతకుర్చీ బూతు పాటను పెట్టడాన్ని పిడిఎస్యు జిల్లా కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. డైరెక్టర్ త్రివిక్రమ్, హీరో మహేష్ బాబు చేసిన ఈ ఘోరమైన తప్పిదానికి బేషరతుగా బహిరంగ క్షమాపణలు చెప్పి వీటిని తొలగించాలి. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా గుంటూరు కారం సినిమా ప్రదర్శిస్తున్న థియేటర్ల ముందు ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మనోజ్, శివ, సురేష్, రాహుల్, సందీప్,రాజు తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు పంపిణీ

**చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు,విశాలభారతి:** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకంలో మార్పులు చేస్తూ ప్రస్తుత కాంగ్రెస్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీకి అనుగుణంగా లక్ష రూపాయల చెక్కుతో పాటు తులం బంగారాన్ని వెంటనే అందించాలని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. గురువారం పటాన్ చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అమీన్ పూర్, పటాన్ చెరు, రామచంద్రపురం మండలాల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 20 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా మంజూరైన 20 లక్షల రూపాయల విలువైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్తి పారదర్శకతతో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తున్నామని తెలిపారు. 420 హామీలు అందించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వాటిని అమలు చేసే దిశగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పిటిసి సుప్రజా వెంకటరెడ్డి, కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, పుష్ప నగేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, ఆత్మ కమిటీ చైర్మన్ కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# యుగ పురుషుడు ఎన్టీఆర్: బండి రమేష్

**విశాలభారతి,కూకట్ పల్లి:** స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి పురస్కరించుకొని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ పలు ప్రాంతాల్లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆంధ్రుల అన్నగా ఆడపడుచులకు అండగా నిలిచి ప్రతి ఒక్కరి అభ్యున్నతికి పునాదులు వేసిన మహానేతని కొనియాడారు. పరిపాలనలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన ఎన్టీఆర్, సంక్షేమ పథకాలకు నాంది పలికారని గుర్తు చేశారు, నాడు ఎన్టీఆర్ తీసుకున్న సంక్షేమ పథకాలు నేటికీ అమలు అవుతున్నాయని పేదలు బడుగు బలహీన వర్గాలు మహిళలు రాజకీయ రంగాల్లో ఎదిగేందుకు ఉపయోగపడ్డాయని స్పష్టం చేశారు. వర్ధంతి సందర్భంగా అన్నదానము రక్తదానము వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శేర్లింగంపల్లి కాంగ్రెస్ ఇన్చార్జ్ జగదీశ్వర్ గౌడ్, సిర్పూర్ కాగజ్ నగర్ కాంగ్రెస్ ఇంచార్జ్ రావి శ్రీనివాస్, మూసాపేట్ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ గోపిశెట్టి రాఘవేంద్రరావు, డివిజన్ ప్రెసిడెంట్ సతీష్ గౌడ్, వెంకటేష్ గౌడ్,రాజు,సుధాకర్, మరియు కల్పన తదితరులు పాల్గొన్నారు





# టెంట్లు కూల్చిన గ్రామస్తులు

- **రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేసిన ప్రజలు**
- **డిఎస్పీ జోక్యంతో శాంతించిన ప్రజలు**

చిట్యాల, విశాలభారతి: ఎం పి ఎల్ పరిశ్రమ ప్రజాభిప్రాయ సేకరణ చేపట్ట వద్దంటూ వెలిమినేడు పిట్టంపల్లి పెరెపల్లి గ్రామ ప్రజలు నిరసన వ్యక్తం చేస్తూ ప్రజాభిప్రాయ సేకరణ సభా స్తలిలోని టెంట్లని కూల్చి వేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు సిఐ మహేష్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేసి నిరసనకారులను చెదరగొట్టడం జరిగింది. ప్రజలు రోడ్డుపైన బైఠాయించి మాకొద్దు ఎంపీఎల్ కంపెనీ అంటూ నినాదాలు చేశారు. నల్లగొండ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి ఎం పి ఎల్ పరిశ్రమ వద్దకు చేరుకొని గ్రామస్తులతో మాట్లాడి శాంతింప చేసే ప్రయత్నం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజాఅభిప్రాయ సేకరణ జరగనివ్వమని గ్రామస్తులు ఆందోళన చేశారు. ప్రాణాలైనా వదులుకుంటాం కానీ కంపెనీ విస్తరణ పనులు జరగనివ్వమని నినాదాలు చేస్తూ కంపెనీ ముందు బైఠాయించడంతో పోలీసులకు గ్రామ ప్రజలకు, అఖిలపక్ష నాయకుల కు మధ్య తీవ్రవాగ్వాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో డిఎస్పి కల్పించుకుని గ్రామ ప్రజలకు సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. ముఖ్యంగా ప్రజల అభిప్రాయం మేరకే కంపెనీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని రేపు జరగబోయే ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలు పాల్గొని మీ యొక్క అభిప్రాయాలు తెలపాలని వారిని కోరారు. దాంతో గ్రామ ప్రజలు శాంతించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ పాపయ్య, ఉప సర్పంచ్ మహంకాళి మచ్చేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 22న ప్రతిఇంటా దీపం వెలిగిద్దాం

**మధ్యప్రదేశ్ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మురళీధర్ రావు**

**కూకట్ పల్లి, విశాలభారతి:** అయోధ్యలో ఈనెల 22న రామమందిర ప్రారంభోత్సవానికి ముందుగా, భారతదేశంలోని అన్ని దేవాలయాల ప్రాంగణాల్లో పరిశుభ్రంగ ఉంచాలని భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు స్వఛభారత్ అభియాన్ వ్యవస్థాపక అధ్యక్షులు మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో కె పి హెచ్ బి కాలనీ 3వ రోడ్డులోని శ్రీ కామాక్షి సమేత ఏకాంబరేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో గురువారం స్వఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి మధ్యప్రదేశ్ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మురళీధర్ రావు పాల్గొన్నారు. స్థానిక బిజెపి నాయకులు, ఆలయ చైర్మన్ కేవీ రమణతో కలిసి ఆలయ ప్రాంగణం అంతా శుభ్రపరచారు. అనంతరం మురళీధర్ రావు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో హిందూ దేవాలయాలకు పూర్వ వైభవం కలుగుతుందని ఆయన సందేశం ప్రకారం భారతదేశంలోని అన్ని ఆలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత రాజకీయాలకతీతంగా హిందువులందరి పైన ఉందన్నారు. అంతే కాకుండా ఈనెల 22వ తేదీన అయోధ్య రామాలయ ప్రారంభోత్సవాన్ని అందరం ఆనందంగా మన ఇళ్లల్లో దీపాలు వెలిగించి పండుగలా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.



# అయోధ్యకు పట్టు వస్త్రాలు పంపిన తెలంగాణ రాష్ట్ర సగర సంఘం

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** అయోధ్యలో శ్రీ సీతా రామచంద్ర స్వాములవారి ప్రాణ ప్రతిష్ట సందర్భంగా తెలంగాణ సగర సంఘం రాష్ట్ర కమిటీ తరపున పట్టు వస్త్రాల ను పంపించింది. తెలంగాణ సగర యువజన సంఘం అధ్యక్షులు మర్క సురేష్ సగర ద్వారా ఈ పట్టు వస్త్రాలను పంపించడం జరిగింది. గురువారం హైదరాబాద్ గచ్చిబౌలి లోని రాష్ట్ర సంఘం కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్ర స్వామికి, పట్టువస్త్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ర్యాలీ నిర్వహించారు. గచ్చిబౌలి అంజయ్య నగర్ పురవీధులలో జై శ్రీరాం అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించిన అనంతరం పట్టు వస్త్రాలను మర్క సురేష్ సగర ద్వారా వాహనంలో అయోధ్యకు పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మోడల ఆంజనేయులు సగర, చిలుక శ్రీనివాస్ సగర, దిండి శేఖర్ సగర, కమతం వేణు గోపాల్ సగర, సంయుక్త కార్యదర్శి పి.ధామోదర్ సగర, యాదాద్రి సగర అన్నదాన సత్ర సంఘం అధ్యక్షులు కెపి రాములు సగర, వ్యవస్థాపక అధ్యక్షులు గిన్నె భీమయ్య సగర, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మోడల రవిసగర, ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకట్రాములు సగర, కోశాధికారి దిండి రామస్వామి సగర, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బంగారి ఆంజనేయులు సగర, రాష్ట్ర యువజన సంఘం ప్రధాన కార్యదర్శి ఉప్పరి మహేందర్ సగర, కోశాధికారి సందుపట్ల సాయిగణేష్ సగర, గ్రేటర్ యువజన సంఘం అధ్యక్షులు ఎర్రంశెట్టి సీతారాం సగర, గ్రేటర్ యువజన సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి దిండి సాయిబాబ సగర, స్థానిక అంజయ్యనగర్ సంఘం అధ్యక్షులు మోడల నర్సింహ్మా సగర, ప్రధాన కార్యదర్శి గడ్డపార రవిందర్ సగర, గౌరవ సలహాదారులు మణ్యంకొండ సగర, ఉపాధ్యక్షులు గుంటి కృష్ణ సగర, దిండి తిరుపతయ్య సగర, నాయకులు మంకుశ సగర, కురుమయ్య సగర, రాజు సగర, ఎం.ప్రవీణ్ సగర, మురళీ సగర, ఎం.రాజు సగర, రోహిత్ సగర, నర్సింహ్మా సగర తదితరులు పాల్గొన్నారు.



# జహంగీర్‌పీర్ దర్గాలో ఘనంగా గంధోత్సవం

**పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,వంశీచందర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి**

**కొత్తూరు,విశాలభారతి:** కొత్తూరు మండలపరిధిలోని ఇన్ముల్‌నర్వ గ్రామ శివారులోని హజ్రత్ జహంగీర్‌పీర్ (జేపీ) దర్గా ఉర్సు ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో భాగంగా గురువారం గంధోత్సవ కార్యక్రమం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వ హించారు.గంధాన్ని తలపై పెట్టుకుని ఊరేగింపుగా వెళ్లి దర్గాలో సమర్పించారు. అంతకుముందు దర్గా ఆవరణలోని మజీద్‌లో పలువురు ముస్లిం పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.కార్యక్రమంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,ఏఐసీసీ కార్యదర్శి వంశీచంద్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి,కొత్తూరు మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి , ఉమ్మడి మండేల్ ఎంపీపీ శివశంకర్ గౌడ్ తదితరులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీకగా జహంగీర్‌పీర్ దర్గా నిలుస్తుందన్నారు.ఈ ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమం లో కొత్తూరు ఎంపీపీ మధుసూదన్ రెడ్డి,మండల ప్రెసిడెంట్ హరినాథ్ రెడ్డి, నందిగామ మండల ప్రెసిడెంట్ జంగా నర్సింహా సీనియర్ నాయకులు సుదర్శన్ గౌడ్, బాబర్ ఖాన్,రఘు నందిగామ ఎంపీటీసీలు, కొమ్ము కృష్ణ,కుమారస్వామి గౌడ్, చంద్రపాల్ రెడ్డి, వీరమోని దేవేందర్,జితేందర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, అశోక్, మంకాల శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.





# అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయండి

- **జిల్లా కలెక్టర్ యస్. వెంకట్రావు**
- **100శాతం ఆస్తి పన్నుల లక్ష్యం చేరుకోవాలి**

**సూర్యాపేట, విశాలభారతి:** 2024 25 సంవత్సరాలకు సంబంధించిన గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక, మండల అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేసి అందించాలని సంబంధిత శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ యస్. వెంకట్రావు ఆదేశించారు.

గురువారం జిల్లా అధికారులు, ఎంపిడిఓలు, ఎంపీవోలు, ఏపిఓలు, పంచాయతీ సెక్రెటరీలతో కలక్టరేట్ విడియే కాన్ఫరెన్స్ హాలు నుండి వెబ్సెక్స్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అదనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాంక తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ, మండల, జిల్లా స్థాయిలో కేంద్ర, రాష్ట్ర శాఖల ద్వారా వివిధ పథకాలకు వచ్చే అన్ని నిధుల సమాచారాన్ని సమగ్రంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. వీటిలో ఏవైనా రెండు ముఖ్యమైన పథకాలకు ప్రాధాన్యత ఇచ్చి 25శాతం నిధులను వాటికి కేటాయింపు జరుగుతుందని తెలిపారు. మండల స్పెషన్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో ఎంపిడిఓ, ఎంపీవో, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ కార్యాక్రమంనిర్వహించలన్నారు. గ్రామ సర్పంచ్ ల ఆధ్వర్యంలో ఈ నెల 20న మొదటి గ్రామ సభ, ఈనెల 25న రెండవ గ్రామ సభ నిర్వహించి ఈ గ్రామ స్రమ్ స్వరాజ్ పోర్టల్ లో ఈ నెల 27వరకు అప్లోడ్ చేయాలని వివరించారు. ఈ నెల 31న అన్ని పూర్తి చేయాలన్నారు. మండలాల ఎంపీపీ ల ఆధ్వర్యంలో మండల జనరల్ బాడీ సమావేశంలో మండల ప్రణాళికలను అప్రూవల్ చేసుకోవాలని సూచించారు. జిల్లా పరిషత్ జనరల్ బాడీ సమావేశాలు ఫిబ్రవరి 4 లోపు నిర్వహించి జిల్లా పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక ను అప్రోవల్ తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో వెబ్ ఎక్స్ కాన్ఫరెన్స్ లో డిఆర్డీఏ పిడి కిరణ్ కుమార్, జెడ్పి సీఈవో సురేష్, డిపివో యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.



విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్




# 1200 కోట్లను వెంటనే చెల్లించాలి

- జిహెచ్ఎంసిలో పెండింగ్లో ఉన్న బిల్లులు చెల్లించి -కాంట్రాక్టర్లను ఆదుకోవాలి.
- అప్పుల పాలయం ఆదుకోండి.
- బిల్లులు రాక ఉపాధి కోల్పోతున్నాం.
- ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో జిహెచ్ఎంసి కాంట్రాక్టర్లు నిరసన.

**హైదరాబాద్,విశాల భారతి:** జిహెచ్ఎంసిలో గత సంవత్సరం నుండి నేటి వరకు పెండింగ్లో ఉన్న బిల్లులను చెల్లించి కాంట్రాక్టర్లు లను అదుకోవాలని జిహెచ్ఎంసి కాంట్రాక్టర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సకాలంలో బిల్లులు రాక అప్పుల పాలయ్యామని, ఉపాధి కోల్పోతున్నామని ప్రభుత్వం, జిహెచ్ఎంసి స్పందించి బకాయి ఉన్న 1200 కోట్లను చెల్లించి ఆదుకోవాలని కోరారు. పెండింగ్లో ఉన్న బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో జిహెచ్ఎంసి కాంట్రాక్టర్లు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్లు భాస్కరరావు, హనుమాన్ సాగర్, జి వెంకట్రావు, గంటి సాయికిరణ్, గండికోట శ్రీనివాస్, రాజ్ కుమార్ గౌడ్, తదితర కాంట్రాక్టర్లు మాట్లాడుతూ జిహెచ్ఎంసి కాంట్రాక్టర్ లకు గత సంవత్సర కాలంగా రాష్ట్ర ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్లు ఉపాధి కోల్పోయి దిక్కుతోచని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.డెవలప్మెంట్ వర్క్ కింద కాంట్రాక్టర్లకు 1200 కోట్ల పైచిలుకు బకాయిలు పెండింగ్లో ఉన్నాయని వాటిని వెంటనే చెల్లించాలని కోరారు.ఎమ్మెల్యే జనరల్ ఎలక్షన్స్ అప్పుడు టెండర్ల ద్వారా అరేంజ్మెంట్ చేశామని వాటికి కూడా ఇప్పటివరకు డబ్బులను కూడా చెల్లించకపోవడం అన్యాయమన్నారు. జిహెచ్ఎంసి లోని అనేక విభాగాలలో పేమెంట్స్ బిల్లులు ఇస్తున్నప్పటికీ సివిల్ కాంట్రాక్టర్లకు ఇవ్వకపోవడమేంటని ప్రశ్నించారు. పైగా జిహెచ్ఎంసి లో 200 పైచిలుకు బ్యాంక్ అకౌంట్ లను ఎందుకు ఓపెన్ చేశారో తెలిపాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం,జిహెచ్ఎంసి ఇప్పటికైనా స్పందించి బకాయిలను విడుదల చేస్తే డెవలప్మెంట్ కార్యక్రమంలో పాల్గొంటామని లేని పక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో గండికోట జనార్ధన్, రాజ్ కుమార్, సుంకరి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.





# రవాణాశాఖలో మార్పులు తెస్తాం

- ప్రజలకు మెరుగైన సేవలు- భద్రతే లక్ష్యం
- రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** రాష్ట్ర ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా రవాణాశాఖలో మార్పులకు శ్రీకారం చుట్టబోతున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి మన్నెగూడలో ఆర్టీవో ఆఫీసు నూతన భవనాన్ని స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డితో కలిసి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. రామోజీ ఫౌండేషన్ సీఎస్ఆర్ కింద రూ.2.15కోట్ల పైచిలుకు వ్యయంతో రవాణాశాఖకు భవనాన్ని నిర్మించి ఇచ్చింది. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజల జీవనశైలి, అవసరాలతో వాహనాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోందన్నారు. ప్రజలకు ప్రయాణం ఎంత అవసరమో, భద్రతా అంతే అవసరమన్నారు. రవాణా శాఖ ద్వారా ప్రతి పౌరుడికి డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ వంటి సేవలు అందుతున్నాయన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సేవలందించేలా రవాణాశాఖలో మార్పులు తెస్తామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినవెంటనే మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణానికి శ్రీకారం చుట్టిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం విషయంలో కొందరు కుట్ర చేస్తున్నారని పొన్నం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆటో, రిక్షా ఆపరేటర్ల సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ఉందన్నారు. సమస్యలపై చర్చించేందుకు త్వరలో ఆటో యూనియన్ ప్రతినిధులతో సమావేశమవుతామన్నారు. మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ మన్నెగూడలో ఆర్టీవో కార్యాలయం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీకి నూతన భవన నిర్మాణం త్వరలో స్టార్ట్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ శశాంక, రామోజీ ఫౌండేషన్ ప్రతినిధి విజయేశ్వరి, జెడ్పీ చైర్ పర్సన్ అనితారెడ్డి, ఎమ్మెల్సీలు ఎగ్గె మల్లేశం, బోగారపు దయానంద్, రవాణాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాస రాజు, రవాణా శాఖ కమిషనర్ జ్యోతి బుద్ధప్రకాశ్, జిల్లా రవాణా శాఖ అధికారి ప్రవీణ్ రావు, ఇబ్రహీంపట్నం ఆర్టీవో రఘునందన్ గౌడ్, తుర్కయంజాల్ మున్సిపల్ చైర్ పర్సన్ అనురాధ రాంరెడ్డి, వైస్ చైర్ పర్సన్ హరిత, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కొశికే ఐలయ్య, స్థానిక కౌన్సిలర్ మర్రి మాధవిమహేందర్ రెడ్డి, టిపీసీసీ సభ్యులు, కౌన్సిలర్ కాకుమాను సునీల్, కౌన్సిలర్లు కుంట ఉదయశ్రీ గోపాల్ రెడ్డి, నారని కవితాశేఖర్‌గౌడ్, రేవల్లె హరితా యాదగిరి, మేతరి అనురాధ దర్శన్, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ సుపరిపాలనదక్షుడు

**సంస్కరణలకు కేరఫ్..**
**ప్రో.గణేష్, ప్రో.అర్జున్ రావు**

**సికింద్రాబాద్, విశాలభారతి:** ఎన్టీఆర్ సుపరిపాలన దక్షుడు, నూతన సంస్కరణలకు అధ్యులు అని ఓయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రో.చింత.గణేష్, ఆర్ట్స్ కళాశాల సోషల్ సైన్సు డీన్ ప్రో.అర్జున్ రావు కుతాడిలు అన్నారు. గురువారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట చంద్రబాబు నాయుడు ఫ్యాన్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు తలారి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థక అధ్యక్షుడు ఎన్టీఆర్ 28వ,వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నటన లో ఎలాంటి పాత్రకైన ,సన్నివేశానికి అయిన జీవం పోసిన నటుడు అన్నారు.పార్టీని స్థాపించిన 8 నెలల్లోనే అధికారంలోకి తీసుకు రావడం తో పాటుగా అధికారంలోకి తీసుకు వచ్చిన నేత ,అయిన నూతన సంస్కరణలకు ఆద్యం పోసిన ఎన్టీఆర్ పేరు దేశచరిత్రలో తెలుగు వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోతుందన్నారు.కార్యక్రమంలో సీబీఎన్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తలారి.శ్రీనివాసరావు,నేతలు మంద వెంకట స్వామి,పీవీ. విజయ్ కుమార్, గోశిక చంద్రమోహన్,బండి.మురళీ కృష్ణ,ఎస్. గోపీ విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు బంధు తక్షణమే ప్రకటించాలి

**బీఆర్ఎస్ నాయకులు తుంగబాలు**



**సికింద్రాబాద్, విశాలభారతి:** రాష్ట్రంలో రైతులు ఎపుడు రైతుబంధు పడుతుందా అని ఎదురు చూస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి యాభై రోజులు అవుతున్న రైతుకిచ్చే రైతు భరోసాకు మాత్రం నిధులు మాత్రం మంజూరు చేయడం లేదని బీఆర్ఎస్ నాయకులు తుంగబాలు రాష్ట్ర ప్రభుత్వం ను ప్రశ్నించారు. పథకాల పేర్లు మారిస్తే కాదు వాటిని అమలు చేస్తేనే ప్రజలు గుర్తిస్తారు. పథకాల ప్రయోజనాల పెంపు కాదు కనీసం ఉన్న వాటిని కొనసాగింపు అయినా చేయాలి అని రాష్ట్ర ప్రభుత్వానికి తుంగబాలు హితవు పలికారు. రాష్ట్రం ఇవ్వడానికి ఆలస్యం,నేడు రైతు బంధు విడుదలకు ఆలస్యం.కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడం ఆవశ్యం. ఏమన్నా రైతు బంధు పడుతుంది, పడ్తది అనే ప్రకటనలే తప్ప పైసలు రావట్లేదని రైతులు గోస పడుతున్నారు.కాంగ్రెస్ అంటేనే కాలయాపన అని తుంగబాలు కాంగ్రెస్ ను తూర్పార బట్టారు.తక్షణమే యుద్ధ ప్రాతిపదికన రైతు బంధు నిధులు విడుదల చేయకపోతే , లేకుంటేవ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు న స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో వీధివీధిన రైతులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సెగ తాకేలా గ్రామగ్రామాన నిరసన కార్యక్రమాలు చేపట్టి, కాంగ్రెస్ నాయకులను తిరగనివ్వరని హెచ్చరించారు.లేకుంటే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు మిగిలేది శూన్య హస్తమే అని చమత్కరించారు.



# ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

**విజేతగా నిలిచిన సన్ రైజర్స్ టీం..**

**చిగురుమామిడి, విశాల భారతి:** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని నవాబుపేట గ్రామంలో నిర్వహించిన నవాబుపేట ప్రీమియర్ లీగ్ సీజన్ 4క్రికెట్ టోర్నమెంట్ ఉత్సాహంగా ఉల్లాసంగా ముగిసింది. గత వారం రోజులుగా క్రీడాకారులు స్నేహపూరిత వాతావరణంలో క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ ను గురువారం విజయవంతంగా పూర్తి చేశారు. ఎలాంటి వివాదాలు లేకుండా క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు, క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటారు. కీర్తిశేషులు మాజీ ఎంపీటీసీ సభ్యుడు కూతురు శ్రీనివాస్ రెడ్డి స్మారకార్థం వారి కుమారులు నిర్వహించిన నవాపేట ప్రీమియర్ లీగ్ సీజన్ 4లో 8జట్లు తలపడగా ఫైనల్ మ్యాచ్ ఉత్సాహంగా ముగిసింది. ఫైనల్ చేరిన జట్లు సన్ రైజర్స్,రెడ్ బుల్స్ టీం క్రీడాకారులు తలపడ్డారు. ఫైనల్లో సన్ రైజర్స్ గెలిచి ట్రోఫీ గెలిచిందని నిర్వాహకులు తెలిపారు. విజేతలకు మొదటి బహుమతిగా 6వేలు ట్రోఫీ,రెండవ బహుమతిగా 3వేలు ట్రోఫీని అందజేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ స్పాన్సర్ కూతురు శ్రీపతి రెడ్డి,ఉపసర్పంచ్ ఎలగందుల రాజయ్య ,వార్డ్ మెంబర్లు, క్రీడాకారులు, క్రికెట్ అభిమానులు,గ్రామస్తులు, యువకులు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఆధునిక సాంకేతికతను అందుబాటులోకి తీసుకురావాలి

**విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి**
**బుర్రా వెంకటేశం**



**సికింద్రాబాద్, విశాల భారతి :** ఆధునిక సాంకేతికతను అందుబాటులోకి తీసుకురావటం ద్వారా ఆధునిక విద్యావిధానాలు అందుబాటులోకి వచ్చాయని భవిష్యత్తులో డిజిటల్ విద్యకు మరింత ప్రాధాన్యం ఉంటుందని ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం అభిప్రాయపడ్డారు. ఇందుకోసం అవసరమైన మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్న ఆయన టెక్నాలజీ, ట్రెడిషన్స్, టాలెంట్ లో తెలంగాణ ముందుందని చెప్పారు. గురువారం ఓయూ దూర విద్యాకేంద్రంలో డిజిటల్ విద్య, మాసివ్ ఓపెన్ ఆన్లైన్ కోర్సెస్ మూక్స్ అనే అంశంపై సీఈసీ, ఈఎమ్మార్సీ ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయస్థాయి కార్యశాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. దేశవ్యాప్త డిజిటల్ విద్యా అవసరాల్లో నాలుగోవంతు తెలంగాణ తీర్చనుందని చెప్పారు. డిజిటల్ విద్య కేవలం ఉపాధికి సంబంధించింది మాత్రమే కాదని వయస్సుతో సంబంధం లేకుండా కొత్త అంశాల్లో డిజిటల్ విద్య ద్వారా నాపుణ్యాలు సాధించవచ్చని చెప్పారు.ఓయూ ఈఎమ్మార్సీ ద్వారా డిజిటల్ విద్యా విధానానికి ప్రాధాన్యత ఇస్తున్న సీఈసీ డైరెక్టర్ ప్రొ. జగత్ భూషణ్ నడ్డాకు కృతజ్ఞతలు తెలిపారు.
పాఠశాలలు, కళాశాలల్లో డ్రాపౌట్లు ఆందోళన కలిగిస్తున్నాయని డిజిటల్ విద్య డ్రాపౌట్లకు ప్రత్యామ్నాయంగా నిలుస్తుందని సీఈసీ డైరెక్టర్ ప్రొ. జగత్ భూషణ్ నడ్డా అభిప్రాయపడ్డారు. 2035 నాటికి విద్యార్థుల స్థూల నమోదు నిష్పత్తి ని 50శాతానికి పెంచాలంటే డిజిటల్ విద్య మాత్రమే పరిష్కారమని చెప్పారు. స్వయం, స్వయం ప్రభ డీటీహెచ్ ఛానళ్ల ద్వారా ఉచితంగా ఆయా విభాగాల్లో డిజిటల్ పాఠాలు అందిస్తున్నామని తెలిపారు. కొద్ది రోజుల్లోనే డిజిటల్ యూనివర్శిటీ స్థాపన మన దేశంలోని మొత్తం విద్యా వ్యవస్థను మరో దశకు తీసుకెళ్తుందని అన్నారు. యువతరానికి సాంకేతిక అవగాహన విస్తృతంగా పెరిగిందని అన్నారు. ఫీచర్ ఫిల్మ్లు, డాక్యుమెంటరీలు మరియు MOOC లు (మాసివ్ ఓపెన్ ఆన్‌లైన్ కోర్సులు) ద్వారా ఎన్నో అంశాలపై పట్టు సాధించవచ్చని చెప్పారు. రానున్న రోజుల్లో MOOC లు విద్యాబోధనలో కీలక పాత్ర పోషిస్తాయని సిఈసి యొక్క రెండు దశాబ్దాల ప్రయాణం మరియు సహకారాన్ని సంగ్రహించే వీడియోను ఆయన ప్రదర్శించారు.
ఓయూ రిజిస్ట్రార్ ప్రొ. పి.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.అధ్యాపకులు నూతన సాంకేతితను అందిపుచ్చకుని డిజిటల్ టీచింగ్ అండ్ లెర్నింగ్‌కి మారాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. EMRC ఓయూ బృందం అద్భుతంగా పనిచేస్తోందని వారికి సీఈసీ అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందు ఓయూ ఈఎమ్మార్సీ(ఎడ్యుకేషనల్ మల్టీ మీడియా రీసెర్చ్ సెంటర్) డైరెక్టర్ పి. రఘుపతి స్వాగతోపన్యాసం చేశారు. విద్యార్థులకు అందించే పాఠ్యాంశాలను డిజిటలైజ్ చేసేందుకు ఈఎమ్మార్సీ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని విద్యార్థులకు అధ్యాపకులకు మధ్య ఈఎమ్మార్సీ అనుసంధానంగా ఉంటుందని అన్నారు. ఈఎమ్మార్సీ ద్వారా చేపట్టిన డిజిటల్ విద్యా ప్రాజెక్టుల వివరాలు తెలిపారు. రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమానికి 220 మంది అధ్యాపకులు నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ఓయూ పిఆర్వో ప్రొ. ప్యాట్రిక్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో యూజీసీ వ్యవహారాల డీన్ ప్రొ. జి. మల్లేశం, ప్రొ. రాములు, ప్రొ. రాజేంద్ర నాయక్, ప్రొ. శ్రీనగేశ్ సహా పలువురు అధ్యాపకులు, పరిశోధకులు, ఆయా కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.



# బహుజనుల రాజ్యం వస్తేనే అభివృద్ధి

**బీసీ సేన జాతీయ అధ్యక్షులు**
**బర్క కృష్ణ యాదవ్**

**షాబాద్, విశాల భారతి:** రాష్ట్రంలో దొరల రాజ్యం నడుస్తుండగా, ఇది పోయి బహుజనుల రాజ్యం సిద్ధించడం, ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందన్న లక్ష్యంతో బీసీ సేన పోరాడుతోందని బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ యాదవ్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని పీఆర్ఆర్ మనీ స్టేడియంలో బీసీ సేన మండల అధ్యక్షునిగా జవాజి రమేషాయాదవు నియమించి నియమక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బహుజనుల లక్ష్యం రాజ్యాధికార మేనని, ఇందుకోసం అందరూ పోరాగాలని పిలుపునిచ్చారు. బహుజనులను అణగదొక్కుతూ సాగుతున్న దొరల పాలనకు చరమగీతం పాడే రోజులు సమీపంలో ఉన్నాయని తెలిపారు. ఆర్. కృష్ణయ్య స్ఫూర్తితో బహుజనులకు రాజ్యాధికారంలో వాటా కల్పించేందుకే బీసీ సేన పోరాటం చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చందు. శ్రీశైలం, సతీష్, కృష్ణ యాదవ్.. రవికుమార్, మునురూ శ్రీను యాదయ్య, జంగయ్య, కుమార్, కురాదగిరి తదితరులున్నారు.. బహుజనులు మాత్రం ఇప్పటికీ ఎమ్మెల్యే, మంత్రి పదవుల కోసం బిక్షమెత్తుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. వీటన్నింటికీ పరిష్కారం బహుజనులు రాజ్యాధికారంలోకి రావడమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నందు, శ్రీశైలం, సతీష్ కృష్ణ యాదవ్, రవికుమార్, మునురూ శ్రీను, యాదయ్య, జంగయ్య, కుమార్, యాదగిరి తదితరులున్నారు.

# హిందూ ఆలయాలపై ప్రభుత్వ పెత్తనం ఎందుకు



**సైదాపూర్, విశాల భారతి:** హిందూ దేవాలయాలపై ప్రభుత్వం పెత్తనం ఎందుకని బీజేవైఎం మండల అధ్యక్షులు పెరుమాండ్ల భరద్వాజ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువులు అధిక సంఖ్యాకులుగా ఉండే భారతదేశంలో హిందువులకు చెందిన దేవాలయాల నిర్వహణలో హిందువులకు ప్రాధాన్యం ఉండటం లేదు. వాటిపై ప్రభుత్వ పెత్తనం సాగుతోంది. కానీ మైనారిటీ మతసంస్థల ప్రార్థనా స్థలాల నిర్వహణలో మైనారిటీలకు పూర్తి అధికారాలున్నాయి. దేశవ్యాప్తంగా హిందూ దేవాలయాల నుండి వచ్చిన ధనాన్ని ఇస్లామిక్ మదర్సాలకు, క్రైస్తవ చర్చిలకు, హజ్ యాత్రికుల ప్రయాణ ఖర్చులకు కేటాయిస్తున్న విషయమే బాధ కలిగిస్తోంది. ప్రభుత్వం అనుసరిస్తోన్న ఈ వివక్షకు అంతం లేదా?ఏ దేశంలోనైనా అధిక సంఖ్యాకులుగా ఉన్న మతస్తులకు,వారి మత సంస్థలకు ప్రాధాన్యం ఎక్కువగా ఉంటుంది. దురదృష్టవశాత్తు భారతదేశంలో హిందువులు అధిక సంఖ్యాకులైనా, ప్రభుత్వం దృష్టిలో వారు రెండవ తరగతి పౌరులుగానే జీవించాల్సి వస్తోంది. హిందూ సంస్థలు నిర్వహిస్తున్న విద్యాసంస్థల పైన, ధనవనరుల పైన ప్రభుత్వానికి పెత్తనం ఉంటున్నది. మైనారిటీ సంస్థలు నిర్వహిస్తున్న విద్యాసంస్థలు,ఇతర సంస్థలపైన ప్రభుత్వ పెత్తనం అత్యంత పరిమితంగా ఉంటున్నది. ఇదేగాక 1997లో కర్ణాటక ప్రభుత్వం చేసిన చట్టం ప్రకారం హిందూ దేవాలయ అధికారులు, అర్చకులు, దేవాలయంలో పనిచేసే చిరు ఉద్యోగులను ప్రభుత్వమే నియమిస్తుంది. ఆ విధంగా కర్ణాటక ప్రాంతంలో 4,00,000 దేవాలయాలపై ప్రభుత్వం పెత్తనం చెలాయించగా, తెలుగు ప్రాంతంలో 2,50,000 దేవాలయాలపై ప్రభుత్వం పెత్తనం చేస్తున్నది అని అన్నారు.



# ముగిసిన వీరభద్ర స్వామి ఉత్సవాలు

**భీమదేవరపల్లి, విశాల భారతి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండలో శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం భక్తులు శరభ శరభ అంటూ అగ్నిగుండాలు దాటారు. భక్తులు స్వామివారిని స్మరించుకుంటూ అగ్నిగుండాలు దాటడంతో దక్షయజ్ఞన్ని ధ్వంసం చేయడం జరుగుతుందని ఆలయ పూజారి తెలిపారు. అగ్ని గుండాల మహోత్సవంలో నడిచిన వారికి, పాల్గొన్న వారికి, చూసిన వారికి శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారు ఆయువు, ఆరోగ్యం, ఐశ్వర్యం, అష్ట సంపదలు ఇచ్చి ఆశీర్వదిస్తారన్నారు. ఈనెల 10వ తేదీన స్వామి వారి కళ్యాణంతో ప్రారంభమైన వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు నేడు భక్తుల అగ్నిగుండాల ప్రవేశంతో, సాయంకాలం గ్రామ పర్యటనతో బ్రహ్మోత్సవాలు ముగిసాయి. కార్యక్రమంలో ఆలయ ఈవో కిషన్ రావు,ఆలయ అర్చకులు రాంబాబు, ప్రధాన అర్చకుడు రాజయ్య, శరత్ చంద్ర, ఐలయ్య, సదానందం , భద్రయ్య, శ్రీకాంత్, రమేష్ , శివకుమార్, శ్రావణ్ కుమార్ ,గురు ప్రసాద్,వినయ్ భక్తులు పాల్గొన్నారు.


# ప్రజాభిప్రాయ సేకరణ వాయిదా

**పిసిబి సురేష్ బాబు**




**చిట్యాల,విశాలభారతి:** ఎంపిఎల్ స్పాంజ్ ఐరన్ కంపెనీ విస్తరణ నిమిత్తం జనవరి 19 శుక్రవారం జరగాల్సిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు నల్లగొండ జిల్లా పర్యావరణ అధికారి పి. సురేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ పరిధిలోని ఎం పి ఎల్ కంపెనీ విస్తీర్ణం 60,000 టిపిఏ నుండి 1,26,000 టిపిఏ వరకు విస్తరించుటకు ప్రతిపాదనలు అందాయని దాని నిమిత్తం శుక్రవారం నిర్వహించాల్సిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని అనివార్య కారణాలవల్ల వాయిదా వేస్తున్నట్టు తెలిపారు. త్వరలో నిర్వహించే తేదీనీ ప్రకటిస్తామన్నారు.

# ఇంటి నుండి బయటకు వెళ్ళిన యువతి అదృశ్యం



**కూకట్ పల్లి, విశాలభారతి:** బయటికి వెళ్లి వస్తానని చెప్పి ఇంట్లో నుండి ఓ వెళ్లిన యువతి అదృశ్యమైన సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసు కుంది. బాలానగర్ సీఐ కె. భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం సయ్యద్ మజర్ హుస్సెన్ చెల్లెలు జమీరాబేగం అలియాస్ సానియా (19) ఇంట్లో నుండి బయటకు వెళ్లి మళ్లీ వస్తానంటూ బయటకు వెళ్ళి తిరిగి ఇంటికి చేరుకోలేదు. కుటుంబ సభ్యులు చుట్టు ప్రక్కల వెతికినా, బంధువులను విచారించిన ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు , చేపట్టినట్లు తెలిపారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily





# ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం**

**కల్వకుర్తి, విశాల భారతి:** కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జన్మదిన వేడుకలను గురువారం కల్వకుర్తి నియోజకవర్గ కేంద్రంతో పాటు నియోజకవర్గంలోని పలు మండలాల్లో గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లైన్స్ క్లబ్, కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పచ్చదన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరాన్ని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. సామాజిక సేవలో లయన్స్ క్లబ్ సేవలు ఎంతో అభినందనీయమని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. శిబిరంలో 117 మంది రక్తదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం లైన్స్ క్లబ్ మాజీ గవర్నర్ జూలూరు రమేష్ బాబు మాట్లాడుతూ రక్తదానం చేసిన ప్రతి ఒక్కరు గొప్పవారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బచ్చురామకృష్ణ, లయన్స్ క్లబ్ కల్వకుర్తి అధ్యక్షుడు కల్మిచర్ల రమేష్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు బావన్ల వెంకటేష్, క్లబ్ కార్యదర్శి శ్రీధర్, కోశాధికారి గోవింద్ శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ మిరియాల శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్లు ఆనంద్ కుమార్, సుదర్శన్ రెడ్డి, సభ్యులు శ్రీనివాస్, రాఘవేందర్, తర్నికల్ శ్రీనివాస్, కొందూరు కృష్ణ, గోవింద కృష్ణయ్య, గుబ్బ కిషన్ తదితరులు పాల్గొన్నారు.




# బల్మూరికి శుభాకాంక్షలు తెలిపిన మహంత్ అర్జున్

**మందమర్రి టౌన్, విశాల భారతి:** కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్నికైన ఎన్ ఎస్ యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట నర్సింగరావును, మాజీ ఎన్ ఎస్ యూఐ స్టేట్ సెక్రెటరీ ఖమ్మం జిల్లా ఇంఛార్జి మహంత్ అర్జున్ కుమార్ గురువారం గాంధీ భవన్ లో వారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహంత్ అర్జున్ కుమార్ మాట్లాడుతూ శాసనమండలికి ఎన్నికైన బల్మూరి వెంకట్ దేశంలోనే అత్యంత పిన్న వయస్కుడిగా రికార్డ్ పొందనున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో బల్మూరి వెంకట్ ఇంకా ఎన్నో ఉన్నత స్థాయి పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.




# ఘనంగా ఎన్టీఆర్ 28వ వర్ధంతి వేడుకలు

**మందమర్రి టౌన్, విశాల భారతి:** ఎన్టీఆర్ 28వ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం మందమర్రి పట్టణంలోని తెదేపా కార్యాలయంలో పెద్దపల్లి పార్లమెంట్ అధ్యక్షులు సంజయ్ కుమార్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ పటేల్ పట్వారి వ్యవస్థని రూపుమాపి బహుజనులకు నిజమైన స్వేచ్ఛనిచ్చిన మహా నాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు. మాజీ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు పేద ప్రజలకు రూపాయికి కిలో బియ్యం అందించి పేదల పెన్నిధిగా నిలిచారనీ, బహుజనుల రాజ్యాన్ని సాధించిన ఏకైక నాయకుడని, బహుజనుల ఆరాధ్య దేవుడనీ అలాంటి మహానాయకుడు మళ్ళీ పుట్టాలనీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి ఎండి షరీఫా, జిల్లా నాయకులు వాసాల సంపత్, పట్టణ మహిళా అధ్యక్షులు ఆర్ జయ, కరిడే తిరుపతి, జిల్లా నాయకులు పెంచికల్ రాజేశ్వర్ రావు, కోవెల కృష్ణయ్య, మండల నాయకురాలు సుగుణ, పట్టణ ఉపాధ్యక్షులు జూపక సంధ్య, కమలా, మండల ఇంచార్జి విజయగిరి శంకర్, గిర్నాల శ్రీనివాస్, వడ్నాల సత్యనారాయణ, చాట్లపెల్లి రాజేష్, నర్సయ్య, భాగ్య, జయ పాల్గొన్నారు.



# పంచాయతీ అభివృద్ధి పనుల ప్రణాళికలను సిద్ధం చేయాలి

**షాబాద్ ఎంపీడీఓ అనురాధ**

**షాబాద్, విశాల భారతి:** గ్రామ పంచాయతీ అభివృద్ధి పనుల ప్రణాళికలను సిద్ధం చేయాలని షాబాద్ ఎంపీడీఓ అనురాధ పేర్కొన్నారు. గురువారం మండల పరిషత్తు కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాల్లో ఇంటి పన్నుల వసూలు వేగవంతం చేయాలని, గ్రామాల్లో పంచాయతీ అభివృద్ధి పనుల ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. హరితహారం కార్యక్రమానికి గాను నర్సరీల్లో విత్తనాలు నాటి.. మొక్కలు పెంచాలని సూచించారు.

ప్రజాపాలన కార్యక్రమానికి సంబంధించి మండలంలో 41 గ్రామ పంచాయతీల్లో వచ్చిన దరఖాస్తులన్ని ఆన్లైన్లో నమోదు చేయించడం జరిగించనున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ హన్మంతరెడ్డి, ఎదురు వీరాసింగ్, పంచాయతీ కార్యదర్శులు తదితరులున్నారు.



# వాకర్స్ అసోసియేషన్ క్యాలెండర్ అవిష్కరించిన ఎమ్మెల్యే

**నాచారం,విశాలభారతి:** మల్లాపూర్ వాకర్స్ అసోసియేషన్ వారి క్యాలెండర్ అవిష్కరణలో ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మా రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గొల్లురి అంజయ్య, శ్రీనివాస్ రెడ్డి , ప్రెసిడెంట్ చౌదరి ,వైస్ ప్రెసెడెంట్ రాములు ,సూర్య ప్రకాష్ ,షరీఫ్,రమేష్ ,రాజేష్ ఖన్నా,గంగాధర్,తిలక్,సూర్యప్రకాష్, వేలుపుల శ్రీనివాస్,అంజనేయులు ,ప్రసాద్,పాటిల్ ,గంగాధర్, శ్రీమన్నారాయణ,శివ,పుట్ట శ్రీనివాస్ ,టైలర్ శ్రీనివాస్,మధు,గంగారామ్,సతీష్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు






ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దంపతులు తన సోదరి షర్మిల కుమారుడి వివాహ నిశ్చితార్థ వేడుకకు హాజరయ్యారు. గురువారం సాయంత్రం హైదరాబాద్‌లోని గండిపేటలో జరిగిన రాజారెడ్డి, ప్రియ నిశ్చితార్థ వేడుకలో పాల్గొని కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం హైదరాబాద్ నుంచి సీఎం జగన్ దంపతులు తాడేపల్లి బయలుదేరి వెళ్లారు.



# జగన్ ఓ రాజకీయవ్యాపారి

- **ఆయన మీ బిడ్డ కాదు .. రాష్ట్రానికి పట్టిన క్యాన్సర్ గడ్డ**
- **వైసీపీ పాలనలో సంక్షేమ పథకాలు రద్దు**
- **గుడివాడలో గంజాయి మొక్కలను పీకి పారేస్తా**
- **రా.. కదలిరా బహిరంగసభలో చంద్రబాబు 'జగన్**

**విశాలభారతి,ఆంధ్రప్రదేశ్:**

ఓ రాజకీయ వ్యాపారి.. మీ బిడ్డను మీ బిడ్డను అని చెప్పుకుంటూ ఉంటారు. కానీ ఆయన మీ బిడ్డ కాదు రాష్ట్రానికి పట్టిన క్యాన్సర్ గడ్డ' అంటూ చంద్రబాబు విమర్శించారు. గుడివాడలో మహానుభావులు జన్మించారని.. అటువంటి గుడివాడలో ఉన్న గంజాయి మొక్కలను తాను పీకిపారేస్తానని చెప్పారు. ఏపీలోని కృష్ణా జిల్లా గుడివాడలో గురువారం నిర్వహించిన రా కదలిరా బహిరంగసభలో చంద్రబాబు మాట్లాడారు. వైసీపీ పాలనలో వంద సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేశారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో టీడీపీ, జనసేన గెలుపు అన్ స్టాపబుల్ అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో అడుగుపెట్టి మొత్తం నాశనం చేశారని ఫైర్ అయ్యారు. దేశంలోని సంపదంతా కొల్లగొట్టారని ఫైర్ అయ్యారు. ఇసుక, మద్యం, భూ కుంభకోణాలు, సెటిల్ మెంట్లు.. ఎక్కడ చూసినా దోపిడీలేఅని ఫైర్ అయ్యారు. జగన్ తీసుకొచ్చే చట్టం భూములను భక్షించేందుకు అంటూ చంద్రబాబు మండిపడ్డారు.




# ఉబెర్ కీలక నిర్ణయం

- **హైదరాబాద్‌లో రెండు కొత్త సేవలు అందుబాటులోకి..**
- **ఉబెర్‌గ్రీన్, ఉబెర్‌షటిల్‌పేర్లతో ఎలక్ట్రిక్ వెహికల్‌రైడ్స్**
- **వెయ్యి మంది ఇంజినీర్లకు ఉపాధి లభిస్తుందని వెల్లడి**

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

ప్రపంచవ్యాప్తంగా పేరొందిన ఉబర్ కంపెనీ హైదరాబాద్‌లో తమ సేవలను విస్తరించనుంది. దావోస్‌లోని వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డితో ఉబెర్ ప్రతినిధి బృందం చర్చలు జరిపింది. ఉబర్ కంపెనీ అమెరికా తర్వాత అతి పెద్ద టెక్ సెంటర్‌ను హైదరాబాద్‌నే నిర్వహిస్తోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ ద్వారా తమ మొబిలిటీ కార్యకలాపాలను మరింత విస్తరించాలని కంపెనీ నిర్ణయించింది. ఈ ప్రాజెక్టుతో సుమారు 1000 మంది ఇంజనీర్లకు ఉపాధి లభిస్తుందని కంపెనీ చెబుతోంది. హైదరాబాద్‌లో రెండు వినూత్న సేవలను పరిచయం చేయాలని ఈ కంపెనీ నిర్ణయించింది. 'ఉబెర్ గ్రీన్' పేరుతో జీరోఎమిషన్ ఎలక్ట్రిక్ వెహికల్ రైడ్‌లకు ప్రత్యేక యాక్సెస్‌ను అందిస్తుంది. ఎక్కువ కెపాసిటీ ఉన్న వెహికల్స్‌పై ప్రీమియం, సమర్థమైన రైడ్‌లను అందించడానికి ఉబెర్ షటిల్ సర్వీస్‌ను ప్రవేశపెట్టనుంది. ఈ దిశగా ఇప్పటికే ఉబెర్ అడుగులు వేస్తోంది. ఇక తెలంగాణలో పర్యావరణ సంరక్షణ బాధ్యతగా తమ కంపెనీ కట్టుబడి ఉంటుందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఉబెర్ విస్తరణ, హైదరాబాద్‌లో కంపెనీ కొత్త సేవలతో రాష్ట్రంలో మొబిలిటీ, ఆటోమోటివ్ రంగం వృద్ధి చెందనుంది.

# ఇలా చేస్తే గురకకు చెక్ పెట్టవచ్చు!

గురక పురుషులతో పాటు మహిళలూ ఎదుర్కొనే ఒక సాధారణ సమస్య. కొంతమంది పిల్లలు కూడా గురక పెడుతుంటారు. అయితే వయసు పెరిగే కొద్దీ గురక సమస్య పెరుగుతుంది. లైఫ్ స్టైల్‌లో మార్పులు చేసుకోవడం ద్వారా కచ్చితంగా గురకను తగ్గించవచ్చు. అయితే కొంతమందికి గురకను చెక్ పెట్టడానికి వైద్య చికిత్స అవసరం కావచ్చు. ముఖ్యంగా గురక నిద్ర రుగ్మతలతో ముడిపడి ఉంటుంది. గురకను ఆపడానికి అవసరం అయ్యే చిట్కాలను తెలుసుకోండి.

నిద్ర భంగిమలో మార్పులు: నిద్ర భంగిమలను మార్చడం వల్ల గురక సమస్యను తగ్గించవచ్చు లేదా ఆపవచ్చు. వీపుపై పడుకోవడం ద్వారా గురక సమస్య పెరగవచ్చు. అలాంటి సమయాల్లో మీరు సైడ్‌గా తిరిగి పడుకోవచ్చు. మీకు పక్కన పడుకోవడంలో ఇబ్బంది ఉంటే మీరు దిండు సహాయం తీసుకోవచ్చు. అయినప్పటికీ, గురక తగ్గకపోతే, అబ్‌స్ట్రక్టివ్ స్లీప్ అప్నియా కారణం కావచ్చు.

గురక కూడా స్లీప్ అప్నియాకు సంకేతం. నిద్రలో ఒక వ్యక్తి శ్వాస మందగించినప్పుడు లేదా 10 సెకన్ల వరకు శ్వాస ఆగిపోయినప్పుడు ఇది జరుగుతుంది. గాలి ప్రవాహం సాధారణం కంటే 90 శాతం కంటే తక్కువగా ఉన్నప్పుడు స్లీప్ అప్నియా సంభవిస్తుంది. స్లీప్ అప్నియా అనేది తీవ్రమైన వ్యాధి. దీనికి సరైన చికిత్స అవసరం.



**బరువు తగ్గాలి:**
బరువు తగ్గడం చాలా మందికి గురకను తగ్గించడంలో సహాయపడుతుంది. కానీ అందరికీ అలా జరగదు. కొన్నిసార్లు సన్నగా ఉన్నవారు కూడా గురక పెడతారు. అయితే మీరు అధిక బరువుతో ఉంటే ముందుగా ఆ బరువు తగ్గడానికి ప్రయత్నించండి. మీరు మెడ దగ్గర అధిక బరువు లేదా ఊబకాయం కలిగి ఉంటే గురక సంభవిస్తుంది.

**ఆల్కహాల్ కు నో:**
ఆల్కహాల్ గొంతు వెనుక భాగంలో కండరాల టోనింగ్‌ను తగ్గిస్తుంది. దీంతో గురక వచ్చే అవకాశాలు పెరుగుతాయి. నిద్రవేళకు నాలుగైదు గంటల ముందు మద్యం సేవించడం వల్ల గురక పెరుగుతుంది. సాధారణంగా గురక పెట్టని వారు మద్యం తాగిన తర్వాత గురక పెడతారట.

**మంచి నిద్ర అలవాట్లు:**
నిద్ర అలవాట్లు సరిగ్గా ఉండాలి. అందుకే రోజుకు కనీసం 7 గంటల నిద్ర అవసరం. ఇక అలసట కూడా గురకకు కారణం.

**నాసికా మార్గం తెరవడం:**
జలుబు లేదా దగ్గు లాంటి కారణం వల్ల ముక్కు మూసి ఉంటే గురకకు కారణమవుతుంది. నిద్రకు ముందు గోరు వెచ్చని స్నానం చేయడం నాసికా మార్గాలను తెరవడానికి సహాయపడుతుంది. ఉప్పు నీటితో ముక్కును శుభ్రం చేసుకోవడం కూడా ఉపశమనం కలిగిస్తుంది.


**దిండ్లను మార్చండి:**
దిండు అలెర్జీలు ఉండటం కూడా గురకకు ఒక కారణం కావచ్చు. సీలింగ్ ఫ్యాన్‌ను క్రమం తప్పకుండా శుభ్రం చేయడం కూడా చాలా ముఖ్యం. అలెర్జీ కారకాలు చాలా త్వరగా దిండులకు అంటుకుంటాయి. అలెర్జీ ప్రతిచర్య వల్ల గురక సమస్యలకు దారితీస్తుంది. అదే విధంగా.. పెంపుడు జంతువులను మీ మంచంపై నిద్రపోవడానికి అనుమతించడం కూడా ఈ సమస్యను కలిగిస్తుంది.

**నీరు:**
పుష్కలంగా నీరు తాగటం చాలా ముఖ్యం. నీరు ఎక్కువగా తాగడం వల్ల గురక సమస్య పెరుగుతుంది.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com
8
శుక్రవారం,
19.01.2024
హైదరాబాద్
vishalabharathi Telugu Daily



# గేమ్ చేంజర్ మెగా ఫ్యాన్స్ వెయిటింగ్ తప్పదు..!



ఆచార్య తర్వాత రాం చరణ్ చేస్తున్న మెగా మూవీ గేమ్ చేంజర్. దిల్ రాజు నిర్మిస్తున్న ఈ సినిమాను భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారని తెలిసిందే. శంకర్ డైరెక్షన్ లో తెరకెక్కే ఈ సినిమా పొలిటికల్ బ్యాక్ డ్రాప్ తో ఆయన మార్క్ సామాజిక అంశాలతో వస్తుందని తెలుస్తుంది. పాన్ ఇండియా ఆడియన్స్ అందరినీ మెప్పించే కథ కథనాలతో ఈ సినిమా వస్తుందని. సినిమ రిజల్ట్ మీద సూపర్ కాన్ఫిడెంట్ గా ఉన్నామని నిర్మాత దిల్ రాజు అంతకుముందు చెప్పారు. RRR తో పాన్ ఇండియా లెవెల్ లో క్రేజ్ తెచ్చుకున్న చరణ్ చేస్తున్న ఈ గేమ్ చేంజర్ మీద భారీ హైప్ ఏర్పడింది. ఈ సినిమాలో చరణ్ సరసన కియరా అద్వాని హీరోయిన్ గా నటిస్తుంది. థమన్ మ్యూజిక్ అందిస్తున్న ఈ సినిమా మ్యూజిక్ పరంగా కూడా స్పెషల్ గా ఉండబోతుందని అంటున్నారు. శంకర్ సినిమాల్లో సాంగ్స్ ప్రత్యేకంగా ఉంటాయి. తన సినిమాలకు ఎప్పుడు రెహమాన్ ని ప్రిఫర్ చేసే శంకర్ ఈసారి థమన్ తో ప్రయోగం చేస్తున్నాడు. అయితే శంకర్ తో ఛాన్స్ అదృష్టంగా భావిస్తున్న థమన్ గేమ్ చేంజర్ కోసం నెక్స్ట్ లెవెల్ మ్యూజిక్ అందిస్తున్నారని తెలుస్తుంది. ఈ సినిమా రిలీజ్ డేట్ పై క్లారిటీ రావాల్సి ఉంది. మొన్నటిదాకా ఈ సమ్మర్ లో సినిమా వస్తుందని మెగా ఫ్యాన్స్ అనుకున్నారు. కానీ సినిమాను అక్టోబర్ లో రిలీజ్ చేసేలా ప్లాన్ చేస్తున్నారట మేకర్స్. అక్టోబర్ 2 గాంధీ జయంతి నాడు కానీ లేదా అక్టోబర్ 15 దసరా ఫెస్టివల్ కి గానీ సినిమా రిలీజ్ చేయాలని చూస్తున్నారట. దసరా సీజన్ కు బాక్సాఫీస్ పై తన సత్తా చాటాలని చూస్తున్నాడు మెగా పవర్ స్టార్ రాం చరణ్. సినిమా లేట్ అయినా లేటెస్ట్ గా వస్తుందని. మెగా ఫ్యాన్స్ అంచనాలకు ఏమాత్రం తగ్గని విధంగా సినిమా ఉంటుందని అంటున్నారు మేకర్స్. చరణ్ సినిమా కోసం మొన్నటిదాకా తెలుగు రాష్ట్రాల ఆడియన్స్ మెగా ఫ్యాన్స్ మాత్రమే ఎదురుచూసే వారు. కానీ ట్రిపుల్ ఆర్ లో రామరాజు పాత్రలో తన బ్లడ్ అండ్ స్వెట్ పెట్టిన చరణ్ కి హిందీ ఆడియన్స్ కూడా అభిమానులుగా మారిపోయారు. అందుకే శంకర్ డైరెక్షన్ లో వస్తున్న గేమ్ చేంజర్ మీద భారీ క్రేజ్ ఏర్పరచుకున్నారు. మరి గేమ్ చేంజర్ విషయంలో మెగా ఫ్యాన్స్ అంచనాలు ఏమేరకు వర్క్ అవుట్ అవుతాయన్నది చూడాలి.

## హను మాన్' చిత్రం కన్నుల పండుగలా వుంది

**: నటసింహ నందమూరి బాలకృష్ణ**

''హను మాన్' చిత్రం కన్నుల పండగలా వుంది. అన్ని వర్గాల ప్రేక్షకులని ఆకట్టుకునేలా చిత్రాన్ని అద్భుతంగా తీశారు'' అన్నారు నటసింహ నందమూరి బాలకృష్ణ. యంగ్ హీరో తేజ సజ్జా కథానాయకుడిగా, క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వచ్చిన ఫస్ట్ ఇండియన్ ఒరిజినల్ సూపర్ హీరో మూవీ 'హనుమాన్'. జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులని ఆకట్టుకొని ఎపిక్ బ్లాక్ బస్టర్ సక్సెస్ సాధించింది. తాజాగా హనుమన్ చిత్రాన్ని వీక్షించారు నందమూరి బాలకృష్ణ. అనంతరం చిత్ర యూనిట్ ని అభినందించారు. ఈ సందర్భంగా నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ.. హనుమాన్ లో అద్భుతమైన కంటెంట్ వుంది. ఇప్పుడున్న టెక్నిక్ ని బ్రహ్మాండంగా వాడుకొని దర్శకుడు చాలా అద్భుతంగా చిత్రాన్ని తీర్చిదిద్దారు. హనుమాన్ కన్నుల పండగలా వుంది. శ్రీరాముడు, ఆంజనేయస్వామి వారు ఆశీస్సులతో ప్రేక్షకులకు అద్భతమైన చిత్రాన్ని అందించారు. సినిమా మేకింగ్ లో చాలా ప్యాషన్ కనిపించింది. చిత్ర నిర్మాతని కూడా కెప్టెన్ అఫ్ ది షిఫ్ అనాలి. సినిమా తీయడానికి రెండున్నరేళ్ళు పట్టిందదంటే మామూలు విషయం కాదు. ఇలా చేయాలంటే చాలా ప్యాషన్ కావాలి. అన్ని క్రాఫ్ట్స్ అద్భుతమైన పనితీరు కనపరిచాయి. డైరెక్షన్, ఫోటోగ్రఫీ, వీఎఫ్ఎక్స్, మ్యూజిక్, నటీనటులు.. ఇలా అందరూ ఎక్స్ ట్రార్డినరీ గా పెర్ఫార్మ్ చేశారు. అన్నీ వర్గాల ప్రేక్షకులని ఆకట్టుకునేలా చేశారు. హనుమాన్ టీం అందరికీ అభినందనలు. హనుమాన్ సెకండ్ పార్ట్ కోసం ఎదురుచూస్తున్నాను'' అన్నారు.

## ఊరు పేరు భైరవకోన' ప్రేక్షకులకు అద్భుతమైన థియేట్రికల్ ఎక్స్ పీరియన్స్ అందిస్తుంది

**: ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో హీరో సందీప్ కిషన్**



హీరో సందీప్ కిషన్, ట్యాలెంటెడ్ డైరెక్టర్ విఐ ఆనంద్ ల మోస్ట్ అవైటెడ్ ఫాంటసీ అడ్వెంచర్ మూవీ 'ఊరు పేరు భైరవకోన'. హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా నిర్మిస్తుండగా, ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అనిల్ సుంకర సగర్వంగా సమర్పిస్తున్నారు. బాలాజీ గుత్తా ఈ చిత్రానికి సహ నిర్మాత. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం టీజర్ కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. మొదటి రెండు పాటలు నిజమే నే చెబుతున్నా, హమ్మా హమ్మా చార్ట్‌బస్టర్ హిట్స్ గా అలరిస్తున్నాయి. ఫిబ్రవరి 9న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ నేపధ్యంలో చిత్ర యూనిట్ గ్రాండ్ గా నిర్వహించిన ఈవెంట్ లో ట్రైలర్ ని లాంచ్ చేసింది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ సందీప్ కిషన్ మాట్లాడుతూ.. తెలుగు సినిమా ముద్దు బిడ్డ, విశ్వ విఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారకరామారావు గారి వర్ధంతి నేడు. ఆయన్ని స్మరిస్తూ మా ట్రైలర్ ని లాంచ్ చేశాం. దర్శకుడు విఐ ఆనంద్ గారు అనుకున్న ప్రాజెక్ట్ అనుకున్నట్లుగా, ప్రేక్షకులకు ఒక అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వాలని దాదాపు రెండున్నరేళ్ళు ఈ చిత్రం కోసం ఒక బాధ్యతతో పని చేశాం. ప్రేక్షకులకు గొప్ప సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వాలనే బాధ్యత ఎంత వుందో అంతకంత నిర్మాత అనిల్ సుంకర గారికి, రాజాకి, నాకు, సినిమాలో పని చేసి అందరికీ ఈ చిత్రం పెద్ద విజయం సాధించడం మా అందరికీ చాలా అవసరం. ఆ బాధ్యతని అవసరాన్ని ప్రతిరోజు గుర్తు చేసుకుంటూ పని చేశాం. ఇందులో నిజమేనే చెబుతున్నా పాట చాలా పెద్ద హిట్ అయ్యింది. దీనికి పూర్తి కారణం ప్రేక్షకులు ఆదరణ. చాలా గొప్పగా ఆదరించారు. ఫిబ్రవరి 9న దెయ్యాలు, భూతాలు, మ్యాజిక్కు, మంచి హ్యూమర్, పాటలు, బోలెడంత యాక్షన్ వున్న చిత్రాన్ని ప్రేక్షకులు చూడబోతున్నారు. ఊరు పేరు భైరవకోన కమర్షియల్లీ ప్యాకేజ్డ్ ఎంటర్ టైనర్. ఫిబ్రవరి 9న సినిమా థియేటర్స్ లోకి వస్తుంది. తప్పకుండాఅందరినీ ఎంటర్ టైనర్ చేస్తుంది'' అన్నారు. నిర్మాత రాజేష్ దండా మాట్లాడుతూ.. ఊరు పేరు భైరవకోన ప్రేక్షకులందరినీ అలరిస్తుంది. మంచి ప్రేమ కథ. కామెడీ, ఫాంటసీ, యాక్షన్ ఇలా అన్ని ఎలిమెంట్స్ వున్నాయి. రెండున్నరేళ్ళు ఈ ప్రాజెక్ట్ కోసం హార్డ్ వర్క్ చేశాం. సినిమాపై చాలా నమ్మకంగా వున్నాం. హీరో సందీప్ కిషన్, దర్శకుడు విఐ ఆనంద్, టీం అందరికీ ధన్యవాదాలు'' తెలిపారు. ఈ వేడుకలో చిత్ర యూనిట్ సభ్యులందరూ పాల్గొన్నారు.

## 'ఆపరేషన్ వాలెంటైన్' నుంచి దేశభక్తి గీతం




మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ఎయిర్ ఫోర్స్ యాక్షన్ అడ్వెంచర్ 'ఆపరేషన్ వాలెంటైన్' ఫస్ట్ సింగిల్ 'వందేమాతరం' అమృతసర్‌లోని ఐకానిక్ వాఘా సరిహద్దులో లాంచ్ చేసిన మొట్టమొదటి పాటగా చరిత్ర సృష్టించింది. ఫస్ట్ స్ట్రైక్ వీడియో అద్భుతమైన విజయాన్ని సాధించిన తరువాత, ఈ పాటను రిపబ్లిక్ డే వారంలో వరుణ్ తేజ్, మానుషి చిల్లార్‌తో సహా మొత్తం టీమ్ సమక్షంలో లాంచ్ చేశారు. టైటిల్ సూచించినట్లుగా వందేమాతరం దేశ స్ఫూర్తిని చాటే దేశభక్తి గీతం. వైమానిక దళ సైన్యం పెద్ద యుద్ధానికి సన్నద్ధమవుతున్నట్లు చూపే ఈ పాట తమ దేశ రక్షణకు పోరాడే ధైర్యవంతులందరికీ నివాళి. ఈ పాట గొప్ప ఉత్తేజాన్ని కలిగిస్తూ, గర్వంగా నిలబడేలా స్ఫూర్తిని కలిగిస్తుంది. ఈ చిత్రంతో హిందీలో అరంగేట్రం చేస్తున్న వరుణ్ తేజ్ ఈ పాటలో యూనిఫాంలో ఫిట్‌గా, అద్భుతంగా కనిపించారు. తెలుగులో అరంగేట్రం చేస్తున్న మానుషి చిల్లర్ యుద్ధంలో ఉన్న తన బాయ్ ఫ్రెండ్ (వరుణ్ తేజ్) గురించి ఆందోళన చెందే రాడార్ ఆఫీసర్‌గా కనిపించింది. సరస్వతీపుత్ర రామజోగయ్య శాస్త్రి సాహిత్యం శక్తివంతమైన పదాలతో గొప్ప ఉత్తేజం, ఉత్సాహం నింపింది.



## ధనుష్ 'కెప్టెన్ మిల్లర్' థియేట్రికల్ ట్రైలర్ లాంచ్

నేషనల్ అవార్డ్ విన్నింగ్ సూపర్ స్టార్ ధనుష్ మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా ఫిల్మ్ కెప్టెన్ మిల్లర్. అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం జనవరి 25న తెలుగు రాష్ట్రాల్లో ఏషియన్ మల్టీప్లెక్స్ ప్రైవేట్ లిమిటెడ్, సురేష్ ప్రొడక్షన్స్ ద్వారా గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధంగా ఉంది. సంక్రాంతికి జనవరి 12న థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమా బ్లాక్ బస్టర్ రిపోర్ట్స్ అందుకుంది. ఇదిలావుండగా ఇప్పుడు తెలుగు ట్రైలర్ విడుదలైంది. కింగ్ నాగార్జున, విక్టరీ వెంకటేష్ తమ సోషల్ మీడియా హ్యాండిల్స్‌లో థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ధనుష్‌ను టైటిల్ రోల్ లో కెప్టెన్ మిల్లర్ గా పరిచయం చేస్తూ, బ్రిటిష్ పాలనలో భారతదేశంలోని స్వాతంత్ర్యానికి ముందు కాలంలోకి మనల్ని తీసుకువెళుతుంది ట్రైలర్. ధనుష్ తన గ్రామాన్ని దోచుకోవడానికి ప్రయత్నించే వలసవాదులను ఎదుర్కొంటూ స్థానిక తిరుగుబాటు నాయకుడిగా కనిపించారు. అతన్ని బ్రిటీష్ వారు డకాయిట్ అని, స్థానికులు దేశద్రోహి అని పిలుస్తారు. ధనుష్ యాక్షన్స్ ఇతరుల ప్రవర్తనపై ఆధారపడి వుందని ట్రైలర్ ద్వారా స్పష్టమైంది.



## సూర్య 'భారతం' లో 'దేవర' బ్యూటీ?

అతిలోక సుందరి శ్రీదేవి నట వారసురాలు జాన్వీ కపూర్ బాలీవుడ్ లో అడుగు పెట్టి చాలా కాలం అయ్యింది. కానీ ఇప్పటి వరకు కమర్షియల్ గా హిట్ ను సొంతం చేసుకోలేక పోయింది. అయితే అందాల ఫోటో షూట్స్ తో సోషల్ మీడియాలో స్టార్ హీరోయిన్ హోదాను దక్కించుకుంది అనడంలో సందేహం లేదు. ప్రస్తుతం ఈ అమ్మడు సౌత్ లో దేవర సినిమాతో ఎన్టీఆర్ తో కలిసి ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధం అవుతోంది. గతంలో శృతి హాసన్ కి ఎలా అయితే తెలుగు లో హిట్ దక్కిందో ఇప్పుడు అలాగే జాన్వీ కపూర్ కి మొదటి కమర్షియల్ హిట్ దక్కబోతుంది అన్నట్లుగా చాలా మంది మీడియా సర్కిల్స్ వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. దేవర ఇంకా విడుదల అవ్వకుండానే ఒక భారీ పాన్ ఇండియా సినిమాలో నటించే అవకాశాన్ని జాన్వీ కపూర్ దక్కించుకుందనే వార్తలు వస్తున్నాయి. తమిళ స్టార్ హీరో సూర్య బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్నాడు. ఒక వైపు కంగువా సినిమాలో చేస్తూనే మరో వైపు సుధ కొంగర దర్శకత్వంలో సినిమా ను చేసేందుకు ఓకే చెప్పిన విషయం తెల్సిందే. సుధా కొంగర సినిమా ఇటీవల ప్రారంభం అయ్యింది. ఇదే సమయంలో బాలీవుడ్ దర్శకుడు ఓం ప్రకాష్ దర్శకత్వంలో మహాభారత ఇతివృత్తంతో ఒక సినిమాను చేసేందుకు సూర్య ఓకే చెప్పాడని సమాచారం అందుతోంది. అందుకు సంబంధించిన చర్చలు కూడా మొదలు అయ్యాయి. పౌరాణిక సినిమా అవ్వడంతో ప్రీ ప్రొడక్షన్ వర్క్ ఎక్కువ కాలం పట్టే అవకాశాలు ఉన్నాయి. ఈ సినిమాలో సూర్య కు జోడీగా జాన్వీ కపూర్ నటించబోతుంది అంటూ వార్తలు వస్తున్నాయి. పాన్ ఇండియా రేంజ్ లో ఆమెకు ఉన్న గుర్తింపు సినిమాకు హెల్ప్ అవుతుంది అనే ఉద్దేశ్యంతో దర్శకుడు ఓం ప్రకాష్ ఈ నిర్ణయం తీసుకున్నాడని తెలుస్తోంది. మహాభారతంలో చాలా ఘట్టాలు ఉంటాయి. మరి ఓం ప్రకాంష్ ఈ సినిమా కోసం ఎలాంటి కథాంశంను తీసుకుంటాడు అనేది చూడాలి. సూర్య మరియు జాన్వీ కపూర్ ల జోడీతో రాబోతున్న ఆ మహాభారత సినిమా ఎలా ఉంటుందా అనే ఆసక్తి ఇప్పటికే మొదలయ్యింది. ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని విషయాలను త్వరలోనే అధికారికంగా ప్రకటించే అవకాశాలు ఉన్నాయి.



## 26న వరల్డ్ వైడ్ గా "మెకానిక్ "

టీనాశ్రీ క్రియేషన్స్ బ్యానర్‌పై మణిసాయితేజరేఖ నిరోషా జంటగా నటించిన చిత్రం 'మెకానిక్'. ముని సహేకర దర్శకత్వం వహించడంతో పాటు కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్, పాటలు కూడా రాశారు. ఎం. నాగ మునెయ్య (మున్నా) నిర్మాత. నందిపాటి శ్రీధర్‌రెడ్డి, కొండ్రాసి ఉపేందర్ సహ నిర్మాతలు. ఈనెల 26న విడుదల కానున్న ఈ చిత్రం ఆడియో సూపర్‌హిట్ అయింది. టి 'సిరీస్ ద్వారా విడుదలైన ఆడియో 10 మిలియన్‌లకు దగ్గరగా వెళ్లి రికార్డు సృష్టిస్తోంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ ఆడియో సక్సెస్‌మీట్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ రచయిత లక్ష్మి భూపాల, నిర్మాతల మండలి సెక్రటరీ ప్రసన్నకుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నిర్మాత మున్నా మాట్లాడుతూ... సినిమాలంటే నాకున్న ప్యాషన్ ఇక్కడిదాకా తీసుకొచ్చింది. మంచి జీతం వచ్చే ఉద్యోగాన్ని కూడా వదిలిపెట్టి ఈ సినిమా నిర్మాణాన్ని చేపట్టాను. అది రిస్క్ అని నాకూ తెలుసు. కానీ ఇప్పుడు మా సినిమా ఆడియో టి 'సిరీస్ వంటి ప్రఖ్యాత సంస్థ తీసుకోవడం, వారి చార్ట్‌బస్టర్‌లో మా 'మెకానిక్' ఆడియో దూసుకు పోవడంతో ఆ రిస్క్‌కు తగిన ఫలితం దక్కింది అనిపిస్తోంది. మా సహ నిర్మాతలు నందిపాటి శ్రీధర్‌రెడ్డి, కొండరాశి ఉపేందర్‌ల సహకారం వల్లనే మంచి సినిమా నిర్మించగలిగాను. వారికి నా థ్యాంక్స్. వారి సహకారం వల్లనే మా మెకానిక్ సినిమాను జనవరి 26న వరల్డ్ వైడ్ గా రిలీజ్ చేస్తున్నాం "అని అన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.